# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

5.8.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 59 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

.. వివరాలు 4లో



## చైనా ఆక్రమణల ఆధారాలు ఉన్నాయా

రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక

.. వివరాలు 4లో



## 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

.. వివరాలు 3లో



### కాళేశ్వరం ప్రాజెక్టుపై..

# అసెంబ్లీలో చర్చిస్తాం

## సభలో నివేదిక పెడతాం

- అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకుంటాం
- లక్ష కోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- కేబినెట్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- కాళేశ్వరం కమిషన్‌కు సంఘం ఆమోదం

**కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు.**

**హైదరాబాద్,ఆగస్ట్ 4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని

మిగతా 4 లో



## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

లిల్లీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్‌కు గుర్తింపు లభించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సీఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు.

02

### కొందరిని అరెస్ట్ చేసినా

# భయపడం

అది కాళేశ్వరం కాదు.. కాంగ్రెస్ కమిషన్

కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు



కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి కేసీఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరా దన్నవాడు అజ్ఞాని అని అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

02

## కవిత ఎవరో తెలియదు!

బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్

మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య



.. వివరాలు 3లో

### తెలంగాణ వ్యాప్తంగా

# భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

02



### బీఆర్ఎస్‌కు

# బిగ్ షాక్

నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా



.. వివరాలు 2లో



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

**పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక**

**మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు**



**హైదరాబాద్, ఆగస్టు 4:** సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

# కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గించే అంశం

**ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం**

**లోక్‌సభలో ఎంపీ చామల ప్రశ్నకు సమాధానం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీషెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

# బిఆర్‌ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 4 :** భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటువంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# మద్యం మత్తులో ఆర్మీ అధికారి డ్రైవింగ్

**ర్యాష్ డ్రైవింగ్‌తో 30మందికి గాయాలు**

**నాగ్‌పూర్,ఆగస్టు 4 :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్మీ అధికారి మద్యం మత్తులో కారు నడిపి 30 మందిని ఢీకొట్టాడు. హర్ష్‌పాల్ మహదేవ్ అనే ఆర్మీ అధికారి ఆదివారం రాత్రి 8.30 గంటలకు నాగర్ధాన్‌లోని దుర్గా చౌక్ నుంచి హమ్లాపురికి కారు బయలుదేరాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న అతని డ్రైవింగ్‌లో కారు నియంత్రణ కోల్పోయి 30 మంది పాదచారులను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడి.. పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. స్థానికులు హర్ష్‌పాల్‌ను కారులో నుంచి బయటకు తీసి నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాధితుల బంధువులతో కలిసి చితకబాదారు. తీవ్రంగా దాడి చేయడంతో ఆర్మీ అధికారి ముఖంపై తీవ్ర గాయలయ్యాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని.. హర్ష్‌పాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటనలో గాయపడిన వారికి కూడా వైద్యం అందిస్తున్నట్లు- పోలీసులు తెలిపారు. అస్సాంలోని సైన్యంలో సదరు వ్యక్తి పని చేస్తున్నట్లు- నాలుగు రోజుల సెలవుల్లో భాగంగా మహారాష్ట్రలోని స్వగ్రామం వచ్చినట్లు- పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**

**హైదరాబాద్, ఆగస్టు 4:** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్‌లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీలో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం



అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ- మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

**కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు**

**కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి**

**పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు**



**గజ్వేల్, ఆగస్టు 4:** కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

**కాళేశ్వరం నివేదేకపై అధికారుల కమిటీ అధ్యయనం**



**హైదరాబాద్, ఆగస్టు 4:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు- ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ వెల్లడించింది.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
మంగళవారం
5 ఆగస్టు 2025
హైదరాబాద్


# కల్వకుంట్ల కవిత ఎవరో తెలియదు!

- కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్
- మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య
- నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి ఇందిరాభవన్‌గా నామకరణం
- ఫోన్ చేసి అభినందించిన సీఎం



**నల్లగొండ, ఆగస్ట్ 4:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రం తో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేష న్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఇందిరా భవన్‌గా నామకరణం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

- ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష
- కోర్టు అనుమతి నిరాకరణతో విరమణ




**హైదరాబాద్,ఆగస్ట్ 4 :** ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు- తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండంటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపర్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం



- అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం
- లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం
- అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,ఆగస్ట్ 4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



# జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం

**మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్ట్ 4:** నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డిఎస్ జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు-మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్‌లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు-ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

**కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు**

**తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు**



**హైదరాబాద్, ఆగస్ట్ 4:** కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బీసీల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

# 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

**బీజేపీ తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్**



**యాదాద్రి భువనగిరి, ఆగస్ట్ 4:** రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్‌ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీకి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధనకై పన్నెండు వందల మంది నాయకులు ఢిల్లీ వెళుతున్నట్లు తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...





## చట్టాలు కాలరాసి.. నీతివాక్యాలు మాట్లాడడమా?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించలేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్ధంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలో అసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక,ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్ధతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్ధంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్ధంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

- రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక
- ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 4:** సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరఫున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

## తిరుమల భద్రతకు టీటీడీ పెద్దపీట

**ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా**

**భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్**

**తిరుమల, ఆగస్ట్ 4 :** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో



భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

**మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక**



**వాషింగ్టన్,ఆగస్ట్ 4 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.


## రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

**కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 4:** 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ. 7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ. 1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 2.23 లక్షలకోట్లకు పైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు– ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా సీఎం హేమంత్ వెల్లడి
- రాష్ట్రపతి, ప్రధాని సంతాపం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి



**రాంచి, ఆగస్ట్ 4:** జార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిషోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్ మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీకి చెందిన శిబు సోరెన్.. వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝూర్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝూర్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు–ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు– ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ సంతాపం**

జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించిందన్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
5 ఆగస్టు 2025
హైదరాబాద్






లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం అయ్యింది.



# భారత్ అద్భుత విజయం

## రసవత్తరంగా సాగిన మ్యాచ్

### భారత్ 6 పరుగుల తేడాతో విన్.. ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం

339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్ఇండియా



అభిమానుల్లో గుబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.

**భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..**

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.

## సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

### మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు

4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. "నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. "కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం." అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. "నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, "అని అన్నాడు. ముందుగా, తన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు, బ్రూక్, జో రూట్‌తో కలిసి ఇంగ్లాండ్‌ను 301 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందుకే సిరాజ్ క్యాచ్ చాలా విలువైందిగా పేర్కొన్నారు. సింగిల్ డిజిట్‌కు అవుట్ కావాల్సిన బ్రూక్ తర్వాత సిరాజ్ క్యాచ్ డ్రాప్‌తో వేగవంతమైన సెంచీర చేశాడు. బ్రూక్ బ్యాటింగ్‌ను ప్రమాదకరమైనదిగా సిరాజ్ అభివర్ణించాడు కానీ మలుపు తిరుగుతుందనే నమ్మకంతో ఉన్నాడు: "బ్రూక్ T20 మోడ్‌లోకి వెళ్లాడు. మేము విజయం నుంచి దూరంగా వచ్చినట్టు అనిపించింది. కానీ నేను నన్ను నేను చెప్పుకుంటూనే ఉన్నాను, 'మనం ఇంకా దీన్ని గెలవగలం' అని అన్నాడు. సిరాజ్ అత్యధిక వికెట్-టేకర్‌గా 32 సగటుతో 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌ను ముగించాడు. జస్ప్రీత్ బుమ్రా పక్కన పెట్టడంతో, హైదరాబాద్ పేసర్ అత్యంత ముఖ్యమైన సమయంలో ముందుకు వచ్చి, సిరీస్‌లో భారతదేశ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు.



## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్

ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు. కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు. సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో

### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు



భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు. 36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరఫున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లీ బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్థ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లీ భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే టీమ్ ఇండియా ఓటమి పాలవగా, 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు- ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్‌గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.

# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృతిక్ రోషన్




ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్టలతో ఆడియన్స్‌లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అడ్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్‌తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్‌నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్‌లు చూసినవారంతా సినిమా -టైటిల్‌కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్ చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.




# 'స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా!

ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఐదేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలోనే నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది. గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊరట కలిగించిందని చెప్పాలి. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది. అందుకే ఆ ఫ్రాంచైజీలో లవ్ స్టోరీతో సిద్దాంత్ చతుర్వేది హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటించిన 'ధడర్ 2' వచ్చింది. సినిమాకు మొదటి నుంచి కూడా కాస్త నెగటివ్ ప్రచారం ఉంది. దాంతో ఓపెనింగ్ ఆశించిన స్థాయిలో అందుకోలేదు. కానీ సినిమా విడుదల తర్వాత మెల్ల మెల్లగా మౌత్ టాక్‌తో పాజిటివ్ కలెక్షన్స్ వైపు అడుగులు పడుతున్నాయి. రెండో వారంకు ఖచ్చితంగా సినిమా పుంజుకుంటుందనే నమ్మకంను మేకర్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్

సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమాలో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు-అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.



# కియారా బికినీ అందం సీజీ కాదు, నికోల్ క్లారిటీ

హృతిక్ రోషన్ హీరోగా, ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన వార్ 2 సినిమా విడుదలకు రెడీగా ఉంది. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో హీరోయిన్‌గా కియారా అద్వానీ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా కియారా అద్వానీ ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించింది. చాలా సినిమాల్లో అందాల ఆరబోత చేసింది. బికినీ కూడా ధరించింది. కానీ వార్ 2 కోసం కియారా అద్వానీ ధరించిన బికినీ బాగా పాపులర్ అయింది. కియారా అద్వానీ బికినీ లుక్‌కి మొత్తం సోషల్ మీడియా ప్రపంచం షేక్ అయిన విషయం తెల్సిందే. అదే సమయంలో చాలా మంది కియారా బికినీ అందంపై విమర్శలు చేస్తూ ఉంటే, మరికొందరు సీజీ అంటూ ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. కియారా అద్వానీ బికినీ ఫోటోలను దీపికా పదుకునే బికినీ ఫోటోలతో కంపైర్ చేస్తూ సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా హడావిడి చేస్తున్నారు. దీపికా పదుకునే అభిమానులుగా చెప్పుకుంటున్న కొందరు కియారా అద్వానీ బికినీ ఫోటోలను విమర్శించడం ఆ మధ్య జరిగింది. ముఖ్యంగా కియారా అద్వానీ బికినీ ఫోటోలు గ్రాఫిక్స్ అంటూ చాలా మంది కామెంట్స్ చేయడం, కొన్ని సాక్ష్యాలు ఇదుగో అంటూ స్క్రీన్ షాట్స్ షేర్ చేయడం, మార్ఫింగ్ ఫోటోలు షేర్ చేయడం చేశారు. కానీ ఎంత నెగిటివ్ ప్రచారం చేసినా కూడా కియారా బికినీ బ్యూటీకి ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదు. ఆమె బికినీ ట్రీట్ సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అవుతుందని మేకర్స్‌తో పాటు, సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కియారా అద్వానీ బికినీ ఫోటోలపై వస్తున్న విమర్శలకు నికోల్ లిన్‌హారెస్ కేడియా స్పందించారు. వీరు కియారా అద్వానీ యొక్క డైట్ ను చూస్తూ ఉంటారు. కియారాకు మాత్రమే కాకుండా ఎంతో మందికి డైట్ సలహాలు సూచనలు వీరు ఇవ్వడం జరుగుతుంది. కియారా ఫిట్ నెస్ గురించి వారు మాట్లాడుతూ.. ఆమె తిన్న భోజనం చాలా జాగ్రత్తగా తయారు చేయబడింది. ఆహారంలో వాడిన నూనె నుంచి చీజ్ వరకు ప్రతీది కూడా చాలా జాగ్రత్తగా తీసుకుని కుక్ చేయించాం. టిఫిక్‌లో ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఓట్స్ మరియు వాల్‌నట్స్ ను వాడటం జరిగింది. సహాయంగా ఉండే పలు ఆహార పదార్థాలను ఆమెకు అందించడం ద్వారా ఫిజిక్ చాలా స్టిఫ్‌గా ఉంటుందని అన్నారు.

Printed, Published and Owned by Shaik fareed, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: shaik fareed. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# కోలాన్ గూడా గ్రామంలో..కత్వా వాగు కబ్జా

- రాజాకారుల కాలం నాటి కత్వా వాగు కబ్జా
- కబ్జా వెనకాల రాజకీయ నాయకుల హస్తం ఉందా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు





**నేటి సాక్షి ప్రతినిధి,కందుకూరు (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని.. కులం గూడా గ్రామంలో.. కత్వ వాగు కబ్జాకు గురైంది.. రాజా కారుల కాలంనాటి కత్వ వాగు పూర్తిగా ఆనవాళ్లు లేకుండా.. చేస్తున్నావ్ వైన్యం చోద్యం చూస్తున్న అధికారులు.. రాజకీయ నాయకుల హస్తం ఉందా.. ఈ కబ్జాకు ఎవరు సహకరిస్తున్నారు.. సర్వేనెంబర్ 250 కోలాన్ గుడా గ్రామం కందుకూర్ మండల్ రెవెన్యూ సంబంధించిన కత్వ వాగు రాజా కారుల కాలంనాటి పూర్తిగా కబ్జాకు గురికావడం జరిగింది వాగు నుండి వెళ్లే నీళ్లకు అడ్డుగా మట్టి పోయడం రాళ్లు వేయడం ఇష్టరాజ్యంగా.పొలంలో నుంచి తవ్వకాలు మొదలుపెట్టి.. కాల్వ నుండి నీళ్లు రాకుండా ఆపడం జరిగింది దీనిపై రాజకీయ నాయకుల హస్తం ఉందని వెంటనే కందుకూర్ ఎమ్మార్వో కె గోపాల్.. తగిన చర్యలు తీసుకోవాలని.. చర్యలు తీసుకొని సందర్భంలో.. మీడియా బృందం మొత్తం అక్కడికి రావడం జరుగుతుంది. కందుకూరు ఎమ్మార్వో కే గోపాల్.. కోలాన్ గుడ గ్రామంలో ఉన్నటువంటి కత్వ వాగు కబ్జాకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి.. ఎవరైతే ఈ యొక్క కబ్జాకు.. పాల్పడ్డా వారిపై కఠినమైన చర్యలు.. తీసుకోవాలని తెలియజేస్తున్నాం

# స్థానికులకే డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తాం: కేఎల్ఆర్

- ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల పూర్తికి సహకారం.
- అడ్జస్ట్ మెంట్స్ జరిగిన ఇళ్లకు డబ్బులు వచ్చేలా చర్యలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మాజీ ఎమ్మెల్యే పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని లెనిన్ నగర్ వాసులు, మహిళలు తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్లు, గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తప్పకుండా స్థానికులకే కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత హౌసింగ్ అధికారులతో మాట్లాడి అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని... కాంట్రాక్టర్ల బిల్లులను సైతం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు కిచ్చెన్న.మరోపక్క గతంలో ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వచ్చి మధ్యలో ఆగిపోయిన నిర్మాణాలు, కూల్చివేసిన ఇళ్లకు సైతం కొత్త జాబితాలో అవకాశం కల్పించి పేదలకు డబ్బులు వచ్చేలా చేయాలని తుమ్మలూర్ కాంగ్రెస్ నేతలు లక్ష్మారెడ్డిని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాగా సరిపోకా... చిన్న చిన్న అడ్జస్ట్ మెంట్స్ చేసుకున్న వారికి సైతం రూ.5లక్షలు వచ్చేలా చూడాలని మెహబత్ నగర్ ఇళ్ల లబ్ధిదారులు కేఎల్ఆర్ ను కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వకపోగా... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ అమల్లోనూ చంద్రబాబుది మోసమే

- పీఎం కిసాన్ తో సంబంధం లేకుండా రూ.20 వేలు ఇస్తామని మోసం
- రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ



నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది రైతులకు మొండిచెయ్యి గత ఏడాది ఇవ్వాల్సిన రూ. 10,716 కోట్లు ఎగవేత "సుఖీభవకు కోత.. అన్నదాతకు వాత" అనే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు అన్నదాతలను మోసం చేసారని వైయస్సార్సీపి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జాయింట్ సెక్రటరీ బత్తల వెంకటరమణ గారు అన్నారు.ఆదివారం ఆయన స్థానిక సోమవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ హయాంలో 53.58 లక్షల మందికి లబ్ధి చేకూర్చాగా, ఇప్పుడూ చంద్రబాబు ప్రభుత్వం 46.86 లక్షల మందికే వర్తింపజేసీ సుమారు రాష్ట్రంలో 7 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ సాయాన్ని కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టిందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడాదిపాటు అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా రూ.10,716 కోట్లు పూర్తిగా ఎగనామం పెట్టిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రతి రైతుకూ వ్యవసాయ పెట్టుబడి సాయంగా కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా రాష్ట్ర ఖజానా నుంచి రూ. 20 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చారని చెప్పారు.నేడు దానిని ఎందుకు రూ. 14 వేలకు తగ్గించారో, మిగిలిన రూ. 6 వేలు ఎందుకు ఎగ్గొడుతున్నారో సీఎం చంద్రబాబు చెప్పాలన్నారు.. గత వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగిన ప్రతి సందర్భం లోను కేవలం 30 రోజుల్లోనే పరిహారం చెల్లించామని గుర్తు చేశారు.రైతుల పక్షాన ఉచిత పంటల భీమా ప్రీమియాన్ని భరించిందన్నారు .కానీ కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ పండించిన ఏ పంటకు కూడ సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు.రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఈ సందర్భంగా బత్తల వెంకటరమణఅన్నారు.

# ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నేటి సాక్షి వికారాబాద్ జిల్లా:** :ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 147 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామా పంచాయతి , పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాల్సిందే!

## సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి డిమాండ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో కార్పొరేటర్ ఆకుల శ్రీ వాణి మాట్లాడుతూ... బీసీ యువతకి ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గాలు కల్పించాలంటే బీసీ కుటుంబాలకు ఉద్యోగ, వ్యాపార అవకాశాలు అందాలంటే బీసీల అభివృద్ధిపై నిజమైన ప్రేమ, బాధ్యత ఉన్నదంటే హెచ్ఎండిఏ కాంప్లెక్స్‌లోని పాత కోర్టు స్థలాన్ని హెచ్ఎండిఏ నుండి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకొని, ఆ ప్రాంతాన్ని బీసీ కమ్యూనిటీ కమర్షియల్ కాంప్లెక్స్‌గా అభివృద్ధి చేయాలి.ఒక మంచి నిర్ణయం...బీసీ కుటుంబాల జీవితాలను మార్చగలదు. బీసీల కోసం నిజంగా పని చేయాలంటే ఇది మొదటి అడుగు కావాలి!

# నాచురల్స్ సెలూన్ ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంగూడలో నాచురల్స్ సెలూన్ ను మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా నూకం సురేందర్ ముదిరాజ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో కటిక పల్లి గ్రామం లో ముదిరాజ్ సంఘము కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.(గ్రామ కమిటీ అధ్యక్షులు గా ంనూకం సురేందర్) ముదిరాజ్ జనరల్ సెక్రటరీ గా బుర్రకాయల బాలకృష్ణ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్ గా మేకం దనంజయ ముదిరాజ్ కోశాధికారి బూడిద బాలరాజు ముదిరాజ్ యూత్ అధ్యక్షులు గా ఎక్కల రమేష్ ముదిరాజ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మేకం శివ ముదిరాజ్ యూత్ జనరల్ సెక్రటరీ గా ఎడ్ల శివ ముదిరాజ్ నియమితులు కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో...సీనియర్ మండల్ నాయకులు కాకి రాములు ముదిరాజ్, ఎడ్ల బాబు రావు ముదిరాజ్,కుర్ణమోని జయందర్ ముదిరాజ్, డీల్లి వెంకటేష్ ముదిరాజ్ మండల్ జనరల్ సెక్రటరీ డీల్లి శ్రీధర్ ముదిరాజ్,కోర్మీ సురేందర్ ముదిరాజ్, కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్ మాజీ గ్రామ అధ్యక్షులు మేకం శ్రీకాంత్ ముదిరాజ్ కటిక పల్లి సీనియర్ గ్రామ నాయకులు ఎడ్ల ఆంజనేయులు ముదిరాజ్, మేకం సురేందర్ ముదిరాజ్, నూకం నరేష్ ముదిరాజ్,దుడ్డు పురుషోత్తంముదిరాజ్,ఎక్కల ప్రభాకర్ ముదిరాజ్, మేకం శ్రీధర్ ముదిరాజ్,ఎడ్ల లక్ష్మయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి కాకి మధు సుధన్ ముదిరాజ్ ముదిరాజ్ సంఘము మండల్ యూత్ అధ్యక్షులు

# ఎస్ పి ఎం.కంపెనిలో ఉద్యోగాలను కల్పించాలి






## ● కాగజ్నగర్ మునిసిపల్ కమీషనర్ తహసీల్దార్‌కు.వినతిపత్రం

**నీటిసాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్.ప్రతినిధి ఆగస్టు 4** :కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో స్థానిక నిరుద్యోగులకు కాగజ్నగర్ ఎస్ పి ఎం.కంపెనిలో ఉద్యోగాలను కల్పించాలని కోరుతూ కాగజ్నగర్ ఎస్ పి ఎం కంపెనిలో స్థానికులకు కూడా ఉద్యోగాలను కల్పించాలని కోరుతున్నాము, ఎస్ పి ఎం కంపెని, 2018 సంవత్సరంలో పునః ప్రారంబం సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల రాయితీలు మరియు పన్ను మినహాయింపులు పొంది, స్థానికేతరులు (ఇతర రాష్ట్రాల) వారికి. ఎస్ పి ఎం.కంపెనిలో ఉద్యోగాలను కల్పిస్తున్నారు, స్థానికులు 25% ఉంటే, స్థానికేతరులు. 75% ఉద్యోగులుగా ( స్థానికేత రులుదాదాపుగా 3000 వేల మంది) కోనసాగుతున్నారు, అంతేకాకుండా, ఒకే రకమైన పనికి స్థానికేతరులు ఎక్కువ వేతనాలను, స్థానికులకు తక్కువ వేతనాలను చెల్లిస్తూ వంచిస్తున్నారు, పాత కార్మికులను విధులలోనికి తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. స్థానికేతరులకు ఉద్యోగులు, స్థానికులకు కాలుష్యమా.అందుకే తేది 07.07.2025 నాడు ఎస్ పి ఎం యాజమాన్యం కి.మెమోరాండంను ఇవ్వడం జర్గింది ఇట్టి కార్యక్రమంలో అర్హత కలిగిన అనగా, స్థానికంగా. చదువుకున్నా స్థానిక నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలను కల్పించాలని 150 మంది నిరుద్యోగలు అభ్యర్థిస్తూ పాల్గొన్నారు. ఐన ఈనాటి వరకు యాజమాన్యం నుండి తగిన స్పందన కవ్వైందని చింతిస్తూ.తేది 14. 07. 2025 నాడు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విద్యార్థి యువజన, కుల సంఘాల, విశ్రాంత సంఘాల నాయకత్వంలో, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ.ఆద్వర్యంలో నిర్వహిచడం జర్గింది.అన్యాయాన్ని గుర్తెతున్నా, అర్హత గల స్థానిక నిరుద్యోగులు అనగా (ఐటిఐ.పొలిటికల్ ఇంజనీరింగ్. మరియు బీఎస్ సి.& బీకాం. డిగ్రీ చదువు కున్నా) స్థానికులకు ఉద్యోగాలను కల్పించే లాగా చూడాలని మీకు విజ్ఞాపన చేయుతున్నాము. పొన్న రమేష్, (కన్వీనర్, ఎస్ పి ఎం. కంపెని లో ఉద్యోగ కల్పన పోరాట సంఘం) విద్యార్థి నిరుద్యోగ. జేఏసీ జిల్లా కన్వీనర్, ఆసీఫాబాద్. (కో కన్వీనర్స్, ఎస్ పి ఎం కంపెనిలో ఉద్యోగ కల్పన పోరాట కమిటి) ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సాయి క్రిష్ణా, ఎన్ ఎస్ యు ఐ నియోజక వర్గా నాయకులు ఎండి ముజాబమిలుద్దిన్ హైమద్ %ఽ% ఎండి అఖీళ్ హైమద్, కేవీప్స్ నాయకులు మష్కా నాగేష్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కాగజనగర్ అధ్యక్షులు ఎండి.తాజద్దీన్ (ట్రస్మ ).ఈ వినతిపత్రం కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మరికల్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం



**నేటి సాక్షి, నారాయణపేట ఆగస్టు 4 :** మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి

ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం మరికల్ పట్టణ కేంద్రంలో అశోక్ నగర్ ఏరియాలో ప్రతి ఇంటికి తిరిగి మోడీ ప్రభుత్వం గ్రామ అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్న మోది సంకల్పం సహకారం కావాలన్నా అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి చిత్త శు ద్ధితో పనిచేయగలగాలి ఈ లక్షణాలున్నవారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తుంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించండి మోదీ విజయాలు సాధించిన ప్రగతి పై అవగాహన కల్పించడం జరిగింది అందరికి ఇచ్చారు అవకాశం ఈసారి ఇవ్వాలి బిజెపికి ఒక అవకాశం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నర్సింగ్ గౌడ్. మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్. మండల ప్రధాన కార్యదర్శి పొలముని రమేష్. సీమ శివ. వెంకటేష్ నిఖిల్ రఘు మహేష్ .స్వామి. వైడి గుప్తా. రాఘవేందర్. రాము. రమేష్ . ప్రకాష్. మల్లేష్. కోసూరు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 4 :**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారులు రాగా అందులో 09 ల్యాండ్ ఇష్యూస్,02 ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి, 02 డబ్బులకు సంబంధించినవి, 01 ఫైనాన్స్ కు సంబంధించినవి రాగా అర్జీ దారులతో ఎస్పీ గారు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారుల తో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయం తో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి గారు తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# రైతులకు వెంటనే ఎరువుల కొరత తీర్చాలి

### బి ఎస్ పి డిమాండ్




**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 4 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ అసెంబ్లీ పరిధిలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో కెవి నరసింహ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య వక్తగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రా కార్య వర్గ సభ్యులు జుట్ల నరేందర్ హాజరువడం జరిగింది ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి కేవీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు సరిపడా ఎరువులు దొరకడం లేదు రైతులు పడుతున్న ఇబ్బందులు రేవంత్ రెడ్డికి కనపడటం లేదా అని అన్నారు అలాగే వెంటనే రైతులకు సరిపడా ఎరువులు అందించాలి వెంటనే యూరియాను అందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని లేని యడల బహుజన సమాజ్ పార్టీఆధ్వర్యంలో రైతులకు అండగా ఆందోళన కార్యక్రమలు చెప్పడతా మని కేవీ నరసింహ అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మాక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కె వి నరసింహ రాష్ట్రా కార్య వర్గ సభ్యులు జుట్ల నరేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్ మక్తల్ అసెంబ్లీ ఇంచార్జి పాలెం వెంకటయ్య ఉపాధ్యాక్షులు పరుశురాం కోశాధికారి నేరటి మల్లికార్జన్ మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో టిటి ఇంజక్షన్ ల కొరత తీర్చాలి

### పుడమి ఫౌండేషన్ టీ జి చైర్మన్ దే జె.వెంకటపతి రాజు



**నేటిసాక్షి నారాయణపేట ఆగస్టు 4 :**పేట మక్తల్ నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి లో తీవ్రంగా టీటీ ఇంజక్షన్ ల కొరతా ఉండడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాల్సిన ఇంజక్షన్లు, మాత్రలు సరిపోయేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. రాత్రి సమయంలో టిటి ఇంజక్షన్ కోసం వెళితే ఇంజక్షన్లు లేవని తీవ్ర కొరత ఉందని డాక్టర్లు చెప్పడం సహజమైపోయింది. ఇప్పటికైనా వైద్య అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము.

# ప్రముఖ పుణ్యక్షేత్రంలో స్వేచ్ఛగా నిషేధిత మద్యం అమ్మకం




**నేటి సాక్షి:కొడిమ్యాల ఆగస్టు 03:** కొడిమ్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంలో స్వేచ్ఛగా మద్యం అమ్మకాలు ఏ పర్మిషన్ లేకుండానే అమ్మితే ఆలయ అధికారులు చోద్యం చూస్తున్నారు దేవాలయాల విలువలు సాంప్రదాయాలు ఎక్కడ ఉన్నాయి. నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి పుణ్యక్షేత్రంలో నిషేధితమైన మద్యం అమ్మకం జోరుగా సాగడంపై అధికారులు కళ్ళు ఉన్న లేన్నట్టుగా వ్యవహరిస్తూ పట్టించు కోకపోవడంతో విచ్చల విడిగా సాగుతున్న మధ్యమ అమ్మకాలు .

# ఇంటింటికి బిజెపి



**నేటి సాక్షి వికారాబాద్ జిల్లా :**వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలోని అంతారం, మోమిన్ కలన్, మోమిన్ కుర్దు, నాగారం గ్రామాలలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో బాగంగా వివిధ కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు వివేకానందరెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు గౌడ్, ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాజ్నాయక్, జడ్పిటిసి ఎన్నికల ఇంచార్జ్ సిహెచ్.వెంకటయ్య ,ఎంపీటీసీ ల ఎన్నికల ఇంచార్జ్ నరేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, రమేష్, మాజీ సర్పంచ్లు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల అమలుకై పోరుబాట చలో ఢిల్లీ యాత్ర



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 4:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసము ఢిల్లీలో ధర్నా ప్రోగ్రాం కి ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి గారి నేతృత్వంలో బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా రైయిల్లో నారాయణపేట జిల్లా యువ నాయకులు రాఘవేందర్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌లి గారిని మర్యాదగాపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలోని బీసీ నాయకులు కార్యకర్తలతో కూడిన భారీ బృందం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైల్లో చెప్పు ఢిల్లీకి బయలుదేరినట్లు మంత్రి వాకిటి శ్రీహరి సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా పేట పేట చైర్మన్ గొల్ల కృష్ణయ్య వారి బృందం మాజీ ఒక మండలి అధ్యక్షులు ఆంజనేయులు బృందం సీనియర్ నాయకులు బొంత మొగులయ్య మురళి కృష్ణ రాజు కే రాజు అనంతరావు నరసింహ నరేష్ ఢిల్లీ యాత్రకు తరలి వెళ్లారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
5 ఆగస్టు 2025


# సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- **వికారాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కే. గోపాల్ ముదిరాజ్ అధ్యక్షతనసమావేశం**

**నేటి సాక్షి వికారాబాద్ జిల్లా: :** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్ (జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం) లో వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు కు సంబందించిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వికారాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కే. గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ 32 వ వార్డులోని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాబోయే మున్సిపల్ ఎన్నికలకు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి మార్కెట్ కమిటీ



మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి,పట్టణ జనరల్ సెక్రెటరీ,గాండ్ల మల్లికార్జున్ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



- **మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రవికుమార్**

**నేటిసాక్షి నారాయణపేట, ఆగస్టు 4 :**రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ, నాయకులు &కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు ఇతర సంక్షేమ పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అధికారులు అందజేస్తున్నారని, లబ్దిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు, శ్రేణులు సంసిద్ధం కావాలని కోరారు. మరి ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రతిపక్ష పార్టీలు లబ్ధిదారులకు మోసపూరిత మాటలు చెబుతూ లబ్ధిదారులను అయోమయానికి గురి చేస్తున్నారు , ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు లబ్ధిదారులు మోసపోకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డుల్లో లబ్ధి పొందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకునే విధంగా వారి వెంట ఉండి భరోసా కల్పించే విధంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది, ఇప్పటికే మక్తల్ టౌన్ లో బేస్మెంటు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వారి ఖాతాలో లక్ష రూపాయలు జమ కావడం జరిగింది , ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్నటువంటి లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరడం జరిగింది , గత పాలకులు వారి పాలనలో ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు, సంక్షేమ కార్యక్రమాల్లో తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తీసుకున్న గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలలో అసహనానికి గురి కావడం జరిగింది, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గత 18 నెలల నుండి రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో సంక్షేమము,అభివృద్ధి జోడెద్దుల గుర్రాల లాగా పరుగులు పెట్టిస్తున్నారు, ప్రజల మన్నలను పొందుతున్న నాయకుడు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు, ఆయన ఆదేశాల మేరకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నారాయణ , వల్లంపల్లి లక్ష్మణ్ , కర్రెమ్ అంజప్ప, మిస్కిన్ నాగరాజు , ప్యాట్ల నర్సింలు, ఫయాజ్, అస్సాముద్దీన్ ,శాలం, మహమ్మద్ అఫ్రోజ్ , కల్లూరి గోవర్ధన్, భీమేష్, జుట్ల చిన్న అంజప్ప , గార్లపల్లి అశోక్ గౌడ్, శంషాద్దీన్, మందుల నరేందర్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, tv9 వెంకటేష్, గుంతలి శివకుమార్ ,మహమ్మద్ రఫ్, నీల గౌడ్, ఆనంద్ , ఆత్మూర్ వెంకట్ రెడ్డి , మహేష్, మొగులప్ప, బోయ నరసింహ, వెంకట్ రెడ్డి, ప్యాట్ల లక్ష్మన్న, రాములు గౌడ్, బహదూర్, నరసింహులు గౌడ్, అశోక్ ,తిరుమలాపూర్ నరసింహ ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ‘బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ’ కార్యక్రమం విజయవంతం



- **నమ్మకద్రోహం.. బాబు నైజం..!**
- **కూటమి మేనిఫెస్టో మోసాలను వివరించిన మోహిత్‌రెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ‘‘అవ్వా.. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతున్నాయా..? ఆయన చెప్పిన సూపర్ సిక్స్‌లో ఒక్కటైన అమ్మకువందనం అందరికీ అందిందా...? ప్రతినెలా ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 లు ప్రతి నెలా ఇస్తున్నారా..? 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా..? నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా రూ.8 వేలు నిరుద్యోగ బృతి కింద ఇస్తామని చెప్పారు.. ఎవ్వరికైనా ఇచ్చారా..? ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు ? అందరికీ వచ్చాయా ? ఉచితంగా బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చన్నారు.. ? ఆ అవకాశం కల్పించారా ?” అంటూ గత ఎన్నికల్లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై తిరుమలనగర్ వాసులను చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆరా తీశారు. ప్రజలందరి ముందు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. తిరుపతి రూరల్ మండలం తిరుమలనగర్ పంచాయతీలోని హరితా కాలనీలో సోమవారం‘బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ’ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. చంద్రబాబుకు ఓట్లు వేసినందుకు తమకు తగిన శాస్తి జరిగిందని కాలనీ వాసులు వాపోయారు. అంతకుముందు స్థానిక పార్టీ నేతలు మాట్లాడుతూ కరోనా వంటి కష్టసమయంలో అందరినీ కాపాడిన చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో ఇరికించి కట, కటాలపాలు చేశారన్నారు. చెవిరెడ్డి అక్రమ అరెస్టును అందరూ ఖండించాలన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను, ప్రశ్నించే గొంతులను నులిమేస్తున్నారని ఆరోపించారు. జగనన్న నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం కుట్రలను భగ్నం చేసేంత వరకు పోరాడుతామని, అందుకు మీరంతా వెన్నుదన్నుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర బీసీ విభాగం సహాయ కార్యదర్శి చిలమంద మునిక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కొత్త పాటి మునీశ్వరరెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు శివశంకర్‌రాజు, జిల్లాపార్టీ నాయకులు నారాయణరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రచార విభాగం అధ్యక్షులు తుంటి సుధాయాదవ్, మండల క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మల్లెమొగ్గల ఉమాపతి, ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ఎంపీపీలు విడుదల మాదవరెడ్డి, యశోదమ్మ, ఆర్‌టీఐ అధ్యక్షులు మల్లారపు శ్రీ రాములు ,కరిముల్లావళ్ళి, జయకర్, యోగా నంద రెడ్డి, ముసుగు కోటీశ్వరరావు,ఓటేరు రాజా, శశికుమార్ రెడ్డి, జ్యోతి రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ముగ్గురు వచ్చి.. నిట్ట నిలువునా మోసం చేశారు

ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పేదల పొట్ట కొట్టడానికి ముచ్చటగా ముగ్గురు వచ్చారు.. అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్దాలు.. ఎన్నెన్నో మాయ మాటలు చెప్పారు.. అన్నీ ఫ్రీగా ఇచ్చేస్తామన్నారు.. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో అందరి కష్టాలు తీర్చేస్తామన్నారు.. అధికారంలోకి వచ్చాక అరచేతిలో వైకుంఠాన్ని చూపించారు.. ఓటు వేసి మోసపోయిన జనం ఎవ్వరిని అడగాలో అర్థంకాని పరిస్థితి. ఎందుకంటే చంద్రబాబును అడిగితే ఆ హామీ నేను ఇవ్వలేదంటారు.. పవన్ కల్యాణ్ అడిగితే నా చేతిలో ఏమీ లేదంటారు.. బీజేపీ వాళ్లను అడుగుదామంటే.. మాకు ఆ ఒక్క రాష్ట్రమే కాదు.. దేశమంతా చూసుకోవాలి అంటారు.. ఇదీ మన పరిస్థితి.. అవునా.. కాదా..? అని వైఎస్ఆర్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు బత్తల గోపీ ప్రజలను ప్రశ్నించడంతో సభలో పెద్ద ఎత్తున నవ్వులు విరిశాయి ఈకార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు

# పింఛను మంజూరు చేయండి

### బాధితుడి మొర



**నేటి సాక్షి నారాయణపేట ఆగస్టు 4:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రానికి చెందిన లోకపల్లి నాగరాజు అనే వ్యక్తి కి 2022న పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులు గతంలో పింఛన్ను మంజూరు చేయడం జరిగిందని బాధితుడు వివరించారు. ఇట్టి పింఛను రూపాయల చొప్పున ప్రభుత్వం 2015లో మంజూరు జరిగిందని బాధితులు వివరించారు. నా పింఛన్ నాకు ఇవ్వాలని బాధితుడు నాగరాజు మండల ఎంపీడీవో కార్యాలయంలో అడగగా పనిచేసే అధికారులు జిల్లా అధికారులను అడిగి నీకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారని బాధితుడు వివరించారు. 2015 నా మంజూరైన వేయి రూపాయల చొప్పున పింఛను నేటికీ 2025లో కాగా మండల ఎంపీడీవో అధికారులను అడిగిన పట్టించుకోవడంలేదని బాధితుడు వివరించారు. 2025 వరకు నా ఆధార్ కార్డుతో ఆన్లైన్లో చూసిన పింఛన్ వస్తున్నట్లు బాధితులు వివరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నాకు మంజూరైన పింఛను నాకు అందేలా చూడాలని ఆయన కోరారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ మరియు మెకానికల్ విభాగాలలో మిగిలిన సీట్లకు తక్షణ ప్రవేశాలకు పదవ తరగతి పాసైన అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె విజయ్ మోహన్ తెలిపారు. ఆగస్టు 5 నుండి 10వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన అభ్యర్థుల జాబితా 11వ తేదీన ప్రకటించ బడుతుందని, ఇట్టి సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించు కోగలరని ఆయన తెలిపారు. మిగతా వివరాల కోసం కళాశాల ప్రిన్సిపల్ ను 9010222187 నెంబర్ కు సంప్రదించగలరు

# అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు




**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని 33 వ వార్డులో అంగన్వాడి సెంటర్లో ముగ్గురు ఆడపరుచులకు శ్రీమంతాలు మరియు చిన్న పిల్లలకు అన్నప్రసాదన్న జరపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు, కోరుట్ల టౌన్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల టౌన్ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, సహాయ కార్యదర్శి ఏం బేరి సత్యనారాయణ, వార్డు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.మరియు రాష్ట్ర ఎఐటియుసి అధ్యక్షురాలు .సాయిశ్వరి, సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ నీలిమ, 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిట్టిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా, చిటిమెల్లి గౌతమి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# రిషి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన మరికల్ ఎస్సై



**నేటి సాక్షి, నారాయణపేట,ఆగస్టు 4:** రిషి హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి యోగ కాంపిటీషన్లో అద్భుతంగా రాణించి, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణం. ఈ సందర్భంగా మరికల్ ఎస్ఐ రాములు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “మీ శ్రమకు, ఆత్మవిశ్వాసానికి ఇవి ఫలితాలు. యోగ అనేది శారీరక దృఢతకే కాదు, మనోవైకల్యానికి ఔషధం. ఇది జీవితాన్ని నియమంతో నడిపించే సాధన. మీరు రాష్ట్ర స్థాయిలో రాణించడం మరికల్‌కు గర్వకారణం. ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుంది. అదే విధంగా రిషి హై స్కూల్ ఫౌండర్ శ్రీ రమేష్ శెట్టి గారు కూడా విద్యార్థులను అభినందిస్తూ “మన గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సరైన మార్గనిర్దేశం, పట్టుదలతో ఎలాంటి వేదికపైనా మెరిసే సామర్థ్యం కలిగి ఉంటారు. ఈ విజయంతో మీరు తల్లిదండ్రులకు, పాఠశాలకూ గౌరవం తీసుకురచ్చారు. భవిష్యత్తులో ఇంకా గొప్ప విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## కఘజ్‌నగర్ యువకుడి అరుదైన ఘనత

**అమెరికాలో మాస్టర్స్ పూర్తి చేసిన ఇక్బాల్ షరీఫ్**




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 4 :** కఘజ్‌నగర్ పట్టణానికి చెందిన దివంగత మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ షరీఫ్.కుమారుడు ఇక్బాల్ షరీఫ్ అద్భుత విజయాన్ని సాధించారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఆక్యుపేషనల్ హెల్త్, సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీని. సాధించి విజయవంతంగా పూర్తిచేసి ప్రతిభను చాటారు.26 దేశాల విద్యార్థులు పోటీపడిన పోటీలో టాప్ 3 ర్యాంకుల్లో నిలిచి 98.5% మార్కులతో కిరీటాన్ని అందుకున్న ఇక్బాల్, తన అంకితభావం, కృషి, మరియు ప్రావీణ్యంతో మెరిశారు. ఇది కఘజ్‌నగర్ పట్టణానికి గర్వకారణంగా నిలిచింది.ఈ ఘనత ఆయనకు నిబద్ధతను ప్రతిబింబించడమే కాక, సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఇక్బాల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పట్టణ. ప్రజలు.అందరూ ఆకాంక్షిస్తున్నారు.

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన చిత్తూరు ఎంపీ



నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)చిత్తూరు (ఢిల్లీ) : లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిసారు.. దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసి గౌరవించారు. అలాగే లోక్ సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .

## తెల్లాపూర్ లో బోనాల ఉత్సవాలు



**నేటి సాక్షి పటాన్చెరు :**పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి రెడ్డి , మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి ,బాబ్జీ,లచిరాం నాయక్,పావని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇంద్ర రెడ్డి,సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 4 :** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ ట్రేన్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించిన డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం వారు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్ పనులలో నాణ్యత పాటించే విధంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,శ్యామ్, గడ్డ బాలు ,బంటి గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గఫూర్, శ్రీనివాస్ ,సందీప్, రమేష్ ,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా లోకేష్ గారు?

- **చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డిలి**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అందక ప్రైవేటు కాలేజీల్లో విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వడం ఆపివేసిన కారణంగా రాష్ట్రంలో వేలాది విద్యార్థులు ఎంటెక్ చదివే అవకాశాన్ని కోల్పోయారని చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి తెలిపారు సర్టిఫికెట్ల మంజూరులో యూనివర్సిటీలు ప్రైవేటు కాలేజీల వ్యవహారం ఇష్టారాజ్యంగా ఉందని వాటిని నియంత్రించాల్సినటువంటి ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా వేలాదిమంది విద్యార్థులు నష్టపోయారు బీటెక్ పూర్తి చేసుకున్న వారంతా ఈ ఏడాదిలో ఎంటెక్ లో చేరే అవకాశాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఫీజుల విషయంలో విద్యార్థులను యాజమాన్యాలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఏం చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదని అన్నారు అసలు విద్యార్థులను రాష్ట్రంలో ఏ కళాశాల యాజమాన్యం కూడా రియంబర్స్మెంట్ విషయంలో ఒత్తిడి చేయకూడదు ప్రశ్నించకూడదు అని స్పష్టమైన ఆదేశాల ఇచ్చాం అధికారులందరూ కూడా ఆ దిశగా పనిచేస్తున్నారని నారా లోకేష్ గారు చెప్పిన మాటలు అన్నీ కూడా ఒట్టి మాటలేనని క్షేత్రస్థాయిలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇవన్నీ విద్యాశాఖ మంత్రిగా ఉన్న లోకేష్ గారికి తెలిసిన ఏమాత్రం కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ ఉన్నారని తెలిపారు ఇటీవల కూడా వందలాదిమంది విద్యార్థులు ఎంబీఏ ఎంసీఏ అడ్మిషన్లు కోల్పోయిన ఘటన మరువక ముందే ఇప్పుడు బీటెక్ పూర్తి చేసి ఎంటెక్ చేరాలనుకున్న వేల మంది విద్యార్థులు సీట్లు కోల్పోయిన పరిస్థితి , ఎంటెక్ లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన కౌన్సిలింగ్లో సర్టిఫికెట్ల పరిశీలన శనివారంతో ముగిసింది విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకునే అవకాశం కూడా ఆదివారం పూ-ర్తయింది కానీ యూనివర్సిటీలు సర్టిఫికెట్లు ఇవ్వని కారణంగా వేలాదిమంది విద్యార్థులు నష్టపోయారు ఇప్పుడు బీటెక్ సర్టిఫికెట్లు చేతికి రాని విద్యార్థులు మళ్ళీ ఎంటెక్ లో చేరేందుకు మరో ఏడాది ఆగాల్సినటువంటి దుస్థితి ఏర్పడింది కానీ వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతున్న ఈ కూటమి ప్రభుత్వం మరీ ముఖ్యంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి నారా లోకేష్ గారు నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరం ఈ వ్యవహారంపై నారా లోకేష్ గారు తక్షణమే స్పందించి విద్యార్థులందరికీ క్షమాపణ చెప్పి తగినటువంటి విధంగా విద్యార్థులు నష్టపోకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న సీఎస్ఐ బిషప్



- **జీడి నెల్లూరులో.. పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న సీఎస్ఐ బిషప్ డా. శర్మ నిత్యానందం**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**గంగాధర నెల్లూరు మండలంలో సీఎస్ఐ వేలూరు అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డా. శర్మ నిత్యానందం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం న్యూ వేల్కూర్ గ్రామం సరిహద్దు కొండపై నూతనంగా నిర్మిస్తున్న సీఎస్ఐ చర్చి లో నూతనంగా ప్రముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎం. నాశంపల్లి గ్రామంలో పునర్నిర్మాణమైన సీఎస్ఐ చర్చ్, ప్రహరీ గోడను ప్రారంభించారు. కట్టక్రింద పల్లి హరిజనవాడలో బాధిత దినకరన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదవశాత్తు మృతి చెంది దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తోబుట్టువులకు సీఎస్ఐ సంఘము అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దినకరన్ కుమారుడి మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఎట్టేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ చర్చ్ గంట గోపురాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బిషప్ డా. నిత్యానందం మాట్లాడుతూ దేవుని పరిచర్యకు జీడీ నెల్లూరు మండలం ఎంతో ప్రముఖమైనదని, నాతో పాటు మా తండ్రి కూడా ఇక్కడ మొట్టమొదటి దేవుని సువార్త ప్రకటించి తన ఆత్మీయ జీవితంలో ఎదిగారని గుర్తు చేశారు.జీడి నెల్లూరు మండల బోధకులు రెవరెండ్ సురేష్ ను, మండలంలోని అన్ని చర్చిల ఉపదేశకులను, సంఘ పెద్దలను ఆయన అభినందించారు.దేవుని పరిచర్యలో మరింతగా జీడి నెల్లూరు మండలం ఎదగాలని ఆకాంక్షిస్తూ.. ప్రతి ఒక్కరికి ప్రభువైన ఏసుక్రీస్తు నామమును బట్టి ఆశీర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో బిషప్ మాతృమూర్తి జెస్సీ సోఫియా శర్మ నిత్యానందం, స్థానిక బోధకులు సురేష్, మండలంలోని అన్ని సీఎస్ఐ సంఘాల ఉపదేశకులు, సంఘస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యూ వేల్కూర్, ఎం నాశనంపల్లి, ఎట్టెరి సంఘంలో బిషప్ పీఠాధిపతికి కోలాట బృందంతో పాటు బోధకులు సంఘస్తులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి

**పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 4, ( ఇమామ్ సాబ్ ) :** విద్యార్థినీలకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలు, పాఠశాల వివరాలు, స్టాఫ్ వివరాలు, మధ్యా భోజనం వివరాలను తదితర రిజిస్టర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తీసుకోని రావాలని ఎస్. ఓ. గంగమ్మ ను ఆదేశించారు. విద్యార్థినిలు 85% మాత్రమే ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదయినందుకు ప్రత్యేక అధికారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి 100% నమోదు చేసుకుంటూ విద్యార్థులను కూడా 100% నమోదు చేయాలని సూచనలు ఇచ్చారు.అనంతరం దన్వాడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి స్టాఫ్ వివరాలు ప్రతిరోజు ఓపి ఎంత వస్తుందో అడిగి తెలుసుకున్నారు. ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడగగా ఐదు ఉన్నాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. పీహెచ్ నర్సుకి మెమో జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఎంసి , పీఎం ఎస్ఎంఎ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయిదు క్యాంపులను నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వ్యాక్సిన్ రూమ్ లేబర్ రూమ్, హెూమియో డిస్పెన్సరీ తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. ఓ. గోవింద్ రాజ్, మండల్ ఎడ్యుకేషన్ అధికారి,తాసిల్దార్ సింధుజ ఎంపీడీవో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు సరైనవి కావు!

- **సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జర్నలిస్టుల క్షమాపణ చెప్పాలి!**
- **ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్!**



**నేటి సాక్షి ఆత్మకూరు :** జర్నలిస్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ అన్నారు.సోమవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల మద్దతుతోనే గద్దెనెక్కిన సీఎం అక్షరం ముక్క రానోడు జర్నలిస్టుగా చాలామంది అవుతున్నాడని కించపరచడం సరైనది కాదని వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన సీఎం పదవిలో ఉండి పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా మాట్లాడడం గర్హనీయమని పేర్కొన్నారు. సీఎం వెంటనే జర్నలిస్టులకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందర్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
5 ఆగస్టు 2025




# టిఆర్ఎస్ నేతలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

- అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకే ప్రజల మద్దతు
- మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



**నేటి సాక్షి- ఆత్మకూర్ :** అధికారంలో ఉన్నప్పుడు నిరుపేదలను పట్టించుకోకుండా అందిన కాడికి దోచుకున్న బీఆర్ఎస్ పాలకులకు ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓటు అడుగుతారని కేవలం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బాగుపడ్డారని ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలు బాగుపడుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండలం పెద్దాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు ముసుకు మనో వర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ప్రభుత్వ స్థలాలు ఉన్న నిరుపేదలకు ఇవ్వకుండా కబ్జాలకు పాల్పడ్డారని వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని నిరుపేదలకు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. వాటిని చూసి ఓర్వలేని టీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. 20 సంవత్సరాలు తప్పుడు ప్రచారాలు చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వందే అధికారం అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే చెందుతుందన్నారు. టిఆర్ఎస్ హయాంలో పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులే బాగుపడ్డారు తప్ప నిరుపేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అడవులందరికి ఇందిరమ్మ గృహాలు అందించడంతోపాటు వాటి విని వెంటనే బిల్లులు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు లకిడి హరీష్, లాసాని విలన్, లోలాట రాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నార

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 30 వినతులు



## డిప్యూటీ కమిషనర్ అమరయ్య

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 17 మంది తమ సమస్యలు తెలుపగా, 13 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. పూలవాని గుంట, గొల్లవాని గుంట వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, చెన్నారెడ్డి కాలనీ లో నీటి వ్యాపారం చేయడం వలన తమకు నీరు లేదు పరిష్కరించాలని, డ్రైనేజీ కాలువలు మరమ్మత్తు చేయించాలని, దొడ్డాపురం వీధిలో పొంగి పొర్లుతున్న కాలువల సమస్య పరిష్కరించాలని, నాలుగు సంవత్సరాల క్రితం పైప్ లైన్ తీసుకున్న ఇంకా నీటి సరఫరా లేదని, కొటకొమ్మల వీధి లో అనధికార హోటల్ నడుపుతున్నారు అడ్డుకోవాలని, రుయా నుండి ఇస్కాన్ రోడ్డులో ప్లాట్ ఫామ్ మీద ఎక్కువ ఆక్రమణలు ఉన్నాయి తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# 'సాయిూశ్వరీ' ఉమెన్ లీడర్స్ నేషనల్ అవార్డుకు ఎంపిక

- ఉమెన్స్ నేషనల్ అవార్డు - 2025 సంవత్సరమునకు గాను రాష్ట్ర అధ్యక్షురాలు మ్యాకల.సాయిూశ్వరీ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటివారు ప్రకటించారు.



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** అవార్డు సెలెక్షన్ కమిటి నేషనల్ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయములో అందజేశారు. ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్.సి., ఎస్.టి., బి.సి.. మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి యేట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అడాడమి 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగ ఈఅవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు & పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్కి హాజరవుతారని తెలియజేశారు. ఈఆవార్డ్ లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలకక్షన్ కమిటి మెంబర్ మానె వెంకటేశం, కమాండెంట్ల విజయ్ కుమార్, మల్లాది. అశోక్ లు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా ఎస్పీ వెంటనే సస్పెండ్ చేయాలి



## కెవిపిఎస్,దళిత ప్రజా సంఘాల డిమాండ్

**నేటి సాక్షి వికారాబాద్:**వికారాబాద్ జిల్లాలో దళితులపై దాడి చేసిన వ్యక్తులని అరెస్టు చేయాలని, జిల్లా ఎస్పీకి కి చెప్పాడానికీ వెళ్లిన,దళిత ప్రజా సంఘ నాయకులను అవమానపరిచే విధంగా దురుసుగా మాట్లాడిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్పీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని చెనిగేష్పూర్, గోరేపల్లి రాస్నామ్, జుంటిపల్లి, పర్సాపూర్, రేగడి మైలారం, పూడూరు మండల్లో చేతులు నరికిన అగ్రకులస్తును అరెస్టు చెయ్యలేదు. దళితులపై దాడి చేసిన నిందితులని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పరిగి, తాండూర్ డిఎస్పి లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. పూడూరు మండలం రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి, ఎల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, లింగారెడ్డి, మాధవరెడ్డి సామూహికంగా గుడ్డలతో మాల మాణిక్యంపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించారు. దాడి చేసి 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ నిందితులపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న చెనుగోమూల్ ఎస్సై వెంటనే సస్పెండ్ చేయాలి. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి దళితులకు పేద ప్రజలకు రక్షణ లేకుండా మనుధర్మాన్ని అవలంబిస్తున్నారని అన్నారు. పోలీసులు దళితులకు పేద ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు దాడి చేసిన ఇంతవరకు వత్తాసు పలుకుతున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోమవారం సాక్షాత్తు ఎస్పీ ని కలవడానికి వెళితే ఎస్పీ నారాయణ రెడ్డి ప్రజాసంఘాల నాయకులను బెదిరిస్తూ వెళ్లిపోండి అని హెచ్చరించారు. చట్టాలు పోలీసులు పేద ప్రజల కండగా ఉండాల్సింది పోయి రాజకీయ నాయకులకు బడా బాబులకు సేవ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధికారులు వికారాబాద్ ఎస్పీ నాన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలి. కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ పై రాష్ట్ర మానవుకుల సంఘానికి, రాష్ట్ర ఎస్ఎస్సి కమిషన్ కి, డీజీపీ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు దళితులకు పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నవీన్ కుమార్, ఉప్పలి మల్కయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్, బుస చంద్రయ్య,వ్యాకాస జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్ కుమార్,జివిఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, బాధితులు మాణిక్యం లక్ష్మి బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పులివర్తి నాని ని కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే

**చంద్రగిరి ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించిన కాలె యాదయ్య**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే కాలె యాదయ్య తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ రిసార్ట్స్ వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన తెలంగాణ చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కాలె యాదయ్య శాలువాతో సత్కరించారు. సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం తరపున ఎమ్మెల్యేగా నిలిచి దొంగ ఓట్లు నమోదు, తుడా నిధులు గోల్ మాల్ ఇతర అంశాలపై స్పందించిన ఆయన మీ కుటుంబం చేసిన పోరాటాలు మరువలేము అని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆకాంక్షిస్తున్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

# వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వాణిజ్య దినోత్సవం

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 4 :** వాణిజ్య శాస్త్రంతో వివిధ ఉపాధి అవకాశాలు కలవని




ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు. వాణిజ్య శాస్త్ర సహాచార్యులు డా.చిందం సత్యనారాయణ వాణిజ్య రంగంలో ఉద్గమిస్తున్న ధోరణులను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ కృత్రిమ మేథ ఉపయోగాలను తెలిపారు. అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత వాణిజ్య శాస్త్ర విభాగం విద్యాత్మక కార్యక్రమాలను ప్రశంసించారు. డా.ఎస్ యమునారాణి వాణిజ్యశాస్త్రంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం గురించి ప్రసంగించారు. డా.ఎన్ రాజశ్రీ విధాన నిర్ణయీకరణలో వాణిజ్య రంగం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జల్దా విశ్వనాథ్ కుమార్ మానవవనరుల, వ్యవస్థ నిర్వహణ అంశాలను స్పృశించారు. కార్యక్రమంలో స్రవంతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు వసీం, శ్రీజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటి సాక్షి, కొడిమ్యాల ఆగస్ట్ 04:** కొడిమ్యాల మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని చొప్పదండి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా, జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్లుమల జీవన్ ఇండియా, ఉపాధ్యక్షుడుగా కొత్తూరి రత్నం,ప్రధాన కార్యదర్శిగా బల్ల అబ్రహం,కోశాధికారిగా అహరోను, సహాయ కార్యదర్శిగా ఎలీషా,కార్యవర్గ సభ్యులుగా స్టీఫెన్,జాన్ పాల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు దయానంద్, ప్రభు చరణ్, డేవిడ్ పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కురుమ సంఘం నాయకులు



**నేటి సాక్షి రిపోర్టర్ ( సుధాకర్ గౌడ్) :** రంగారెడ్డి వికారాబాద్ జిల్లా కురువ సంఘం నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి దర్శించుకుని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కురువ సంఘం నాయకులు పాండు మాట్లాడుతూ. సకాలంలో వర్షాలు మంచిగా కురిసి రైతులకు పంటల్లో లాభసటి రావాలని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి సమాజానికి మీరు చేయాలన్నారు. రాబోయే హిందూ పండుగలు హిందువులంతా ఏకమై ఘనంగా చేయాలన్నారు... ఈ కార్యక్రమంలోని శ్రీనివాస్, శేఖర్, ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

14

మంగళవారం
5 ఆగస్టు 2025


## బీసీల పోరుబాటకు నేను సైతం..

డైనమిక్ లీడర్ దంతోజీ నరసింహాచారి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)** : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లో.. డైనమిక్ లీడర్ రాష్ట్ర నాయకులు దంతోజి నరసింహ చారి కందుకూర్ మండల్ యూత్ మాజీఅధ్యక్షులు.. నరసింహ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా ప్రోగ్రాం కి మహేశ్వరం ఇన్చార్జి కేఎల్ఆర్ మరియు డిబిఆర్ తో కలిసి డైనమిక్ లీడర్. కందుకూరు మండలం యూత్ మాజీ అధ్యక్షులు ఈనెల 6న రాష్ట్రంలోని బీసీ నాయకుల కార్యకర్తలతో కూడిన భారీ బృందం తో.. నియోజకవర్గంలోని కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఢిల్లీ యాత్రకు తరలి వెళ్లడం జరుగు తుందని డైనమిక్ లీడర్ నరసింహ చారి కందుకూర్ మండల్ యూత్ మాజీ అధ్యక్షులు తెలియజేయడం జరిగింది

## నేడు రేషన్ కార్డుల పంపిణీ పండుగ

సహపంక్తి భోజనం చేయనున్న మంత్రి శ్రీధర్ బాబు, కిచ్చెన్న



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో...రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను అందిస్తామని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రేపు మధ్యాహ్నం 12 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా మహేశ్వరం నియోజకవర్గం లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.మల్లాపూర్ – ఆర్సీఐ రోడ్డులో ఉన్న యేల్మేటి అమరేందర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ ( వై ఎ ఆర్) ను బాలాపూర్ మండల అధికారులతో కలిసి పరిశీలించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ శ్రేణులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని కేఎల్ఆర్... తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు.భోజన వ్యవస్థలో సైతం లోటుపాట్లు లేకుండా కమిటీలు సమన్వయం చేసుకోవాలని లక్ష్మారెడ్డి సూచించారు.మంత్రి శ్రీధర్ బాబు గఇచ్చిన తర్వాత మిగిలిన కార్డులను ఇంటి వద్దకే ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెచ్చి ఇస్తారని... రాని అర్హులైన లబ్ధిదారులు సైతం ఆందోళన చెందవద్దన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చి సన్నబియ్యం అందేలా చర్యలు తీసుకుంటుందని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం

**నేటిసాక్షి :కొడిమ్యాల ఆగస్టు 04 సోమవారం :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుంది. ఈ పథకంలో భాగంగా కొడిమ్యాల మండలానికి చెందిన రైతులకు బ్యాటరీ ఆపరేట్ స్ప్రేయర్ -154,క్నాప్సాక్ హ్యాండ్ స్ప్రేయర్ .25,సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ -2,బండ్ ఫార్మర్ - 01,బ్రష్ కట్టర్. 02,పవర్ టిల్లర్,01,రోటావేటర్-09, స్ట్రా బాయిలర్-02,పవర్ వీడర్ ,01 డిస్కో హారో-ఎంబి ప్లౌగ్ -11 పరికరాలు అందుబాటులో కలవు. సన్న, చిన్న కారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50% రాయితీ, మిగతా రైతులకు 40% రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, డిడి, ట్రాక్టర్ ఆర్ సి. వివరాలతో ఈ నెల 12వ తారీకు లోపు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరు. మండల వ్యవసాయ అధికారిని ఫి జ్యోతి, తెలిపారు.

## నూతన కురుమ సంఘం ఎన్నిక మహారాజుపేట గ్రామం



**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్) శంకర్పల్లి న్యూస్ :** మహారాజపేట్ గ్రామం లో నూతన కురుమ సంఘ కమిటీని శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోతుకుపల్లి అశోక్ ఆధ్వర్యం లో నిర్వహించారు. మహారాజపేట్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడిగా కుమార్ , ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా అఖిల్ , కార్యదర్శిగా సాయి, కోశాధికారి గా కిట్టు కార్యవర్గ సభ్యులుగా అంజయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ కురుమ సంఘం అభివృద్ధి కోసం కష్టపడి పని చేసి ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని అన్నారు

## విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను , మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల లో విద్యార్థులు ఉండే తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు బోధనా విధానం పై పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్బంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఏ ఏ సబ్జెక్టు జరిగాయి, పోర్షన్ ఎంతవరకు పూర్తి అయినదని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసు కున్నారు. లెక్చరర్స్ కు సంబంధించిన హాజరు రిజిస్టర్ ని పరిశీలించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతుల తో పాటు విద్యా బోధనా ఉండాలన్నారు. కళాశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరము మోమిన్పేట్ పశువైద్య శాలను తనిఖి చేసారు. పశువైద్య సిబంది ఒక్కరే ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. కార్యాలయములో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ నాయక్, వికారాబాద్ ఎం పి డి ఓ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,మోమిన్ పేట్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

## బీజేపీతోనే వికసిత గ్రామీణ భారత్ సాధ్యం



చల్ల శ్రీలతరెడ్డి

**నేటి సాక్షి రిపోర్టర్ చిలుకూరు :** గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత వంటి ప్రధాన అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కృతనిశ్చయంతో పని చేస్తోందని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి పేర్కొన్నారు.చిలుకూరు మండలంలోని బేతోలు గ్రామంలో "ఇంటింటి బీజేపీ ప్రభుత్వ విజయాలు" కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"దేశవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ ప్రజల ఆకలి తీరుస్తున్నాం. ఉజ్వల యోజన ద్వారా గ్రామీణ మహిళలను పొగ సమస్యల నుంచి విముక్తం చేస్తూ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు అందించాం" అని తెలిపారు.అంతేగాక, మహిళా సాధికారత దిశగా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ₹4,948 కోట్లతో 12,800 కి.మీ రోడ్లు, 17 లక్షల పైగా వీధిదీపాలతో గ్రామాల్లో వెలుగు నింపామని తెలిపారు. 100% ఇళ్లకు నల్లనీరు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. రైతులకు ఎరువుల సమస్య పరిష్కారానికి రామగుండం ఎరువు కర్మాగారాన్ని పున రుద్ధరించినట్లు తెలిపారు. విద్య, వైద్య సేవలను దూర ప్రాంతాలకు తీసుకెళ్లే దిశగా ఎయిమ్స్ ఆసుపత్రులు, ఏజెన్సీ ప్రాంతాల్లో సమ్మక్క సారక్క గిరిజన విశ్వ విద్యాలయాలు స్థాపించామని చెప్పారు.తెలంగాణ ఆర్థికాభివృద్ధికి బీజేపి పూనుకుంటోందని, వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్‌టైల్స్ మిల్లుల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు బీజేపీ వైపు ఆకర్షితులవుతుండడం ఆశాజనకమని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి కొండా శ్రీను, నాయకులు కొండా భూషయ్య, బసవయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి, నరసింహరావు, వీరాచారి, నాగాచారి, పరశురాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం భవనం ప్రారంభం వెంకట్ రెడ్డి నగర్ లో

**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 4 :** హబ్సిగూడ డివిజన్ లోని వెంకట్ రెడ్డి నగర్ లో కురుమ సంఘం భవనం ను మందుముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు. ఆకారపు అరుణ్ మాట్లాడుతూ రానున్న రోజున మీకు ఏ సాగరం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ తరపున పరమేష్ అన్నా రేవంత్ అన్నతో మాట్లాడి మీకు ఇంకా మా వంతు సహాయం చేస్తామని తెలపడం జరిగింది.అనంతరం వాసవి నగర్ సీట్ నెంబర్ 1,5 కాలనీవాసులు మందముల పరమేశ్వర్ రెడ్డి దగ్గరికి వచ్చి కాలినీ లెటర్ మీద వల డ్రైనేజ్ రోడ్డు సమస్యలు ఇవ్వడం జెరిగింది. పరమేశ్వర్ రెడ్డి అధికారులతో మాట్లాడి తొందర్లోనే ఆ సమస్యని తీర్చి దిద్దుతానని కాలనీ వాసులకి మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి ,కురుమసంఘం అధ్యక్షులు అల్లం కొమురయ్య, ప్రధాన కార్యదర్శి వనకల్ల వెంకటేష్, కోశాధికారి చేవెళ్లి కిషోర్, చెవళ్ళ మల్లయ్య, గుమ్ముల కొమురయ్య, దొడ్డి కొమురయ్య, కొయ్యడ మల్లేష్, దొడ్డి వెంకటయ్య, దొడ్డి సిద్ధిమల్లేష్, అల్లం నర్సింహా, కొంగల శ్రీధర్,ఒగ్గు రత్నయ్య,పల్ల మహేందర్,గుడుగుంట్ల శ్రీశైలం,గుడుగుంట్ల చందు,బాను, భాస్కర్, బంటు సందీప్,గుడుగుంట్ల వెంకటేష్, గుముల నారాయణ, వానకల్ల కొమురయ్య,పల్ల బాలయ్య, గుముల అశోక్,ఒగ్గు జంగయ్య, గుడుగుంట్ల జంగయ్య,గొల్ల కొమురయ్య, గోటికే రామకృష్ణ, గోటికే సత్తయ్య,



గుడుగుంట్ల యాదయ్య, గడ్డం రమేష్,వడ్డెపెల్లి స్వామి, దొడ్డి ముత్యాలు మద మహేష్, కురుమ సంఘం సభ్యులు మరియు డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్,ఉపేందర్ రెడ్డి,శ్రవణ్, శ్రీనివాస్ చారీ, మురళి ముదిరాజ్,బాబు, రఘు, సురేష్, లింగ రెడ్డి, శంకర్ రెడ్డి, జావీద్,సంపత్, నాగచారీ,సోమయ్య,లక్ష్మి, ధనలక్ష్మి, చైతన్య, సంధ్య,కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నేరస్థునికి 10 సంవత్సరాల జైలు శిక్ష

- రూ, 10,000/- జరిమానా విధింపు
- నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 4 :** సోమవారం రోజు మహబూబ్నగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్ట్ స్పెషల్ ట్రయల్ జడ్జ్ వి. శారదా దేవి నేరస్థుడైన ఉప్పరి నర్సింహులు పై హత్య నేరము నిరూపనైనందున నేరస్తునికి 10 సం.ల జైలు శిక్షతో పాటు, పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువడించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలిపారు.నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి కాల్చివేశారన్న సమాచారంతో నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అట్టి సమాచారం తెలుసుకున్న అతూడి అన్న ఫిర్యాదుదారుడు దాసరి నారాయణ s/o హనుమంతు, పల్లా బుర్జు, నారాయణపేట కు చెందిన వ్యక్తి చనిపోయిన వ్యక్తి మా తమ్ముడు దాసరి మారుతి s/o హనుమంతు, 39 సం.లు, హైదరాబాదు లో కూలి పనులు చేస్తూ తాగుడుకు అలవాటై అప్పుడప్పుడు నారాయణపేటకు వస్తుండేవాడు 05.04.2024 నాడు ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో సగం కాలిన గాయాలతో చనిపోయాడని అట్టి మరణానికి కరమైన వ్యక్తిపై చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా మొదటి I.O. ఎస్సై వెంకటేశ్వర్లు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, రెండోవ ఐ ఓ. సీఐ శివ శంకర్, ఎస్సీ ఎస్టీ ఇన్వెస్టిగేషన్ అధికారి డీఎస్పీ లింగయ్య ఇన్వెస్టిగేషన్ లో నిందితుడు ఉప్పరి నరసింహులు అలియాస్ నజీర్ s/o లేట్ ఉప్పరి నరసింహులు, అలియాస్ సాదిక్ 30 సం.లు అనే వ్యక్తి, మృతుడి ల మధ్య, మద్యం తాగే సమయంలో గొడవ పడగా ఆది మనసులో పెట్టుకొని మాటు వేసి ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో బండరాయితో మోది హత్య చేసి చుట్టుపక్కల ఉన్న కాగితాలతో కాల్చాడని కోర్టులో చార్జిషీట్ నమోదు చేయగా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ హెచ్ సి సురేందర్ గౌడ్, విజయ్ కుమార్, సీడో ఓ సురేష్ కుమార్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎల్ హెచ్ రాజేశ్వరరావు కోర్టులో వాదనలు వినిపించగా నేరస్థునిపై నేరం నిరూపనైనందున గౌరవ ఎస్సి, ఎస్టి స్పెషల్ ట్రయల్ ప్రధాన న్యాయమూర్తి గారు నిదితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు.ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు



శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు డి.ఎస్.పి నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వరరావు, కోర్టు లైజనింగ్ అధికారి సురేందర్ గౌడ్, సీడో ఓ లు సురేష్ కుమార్, విజయ్ కుమార్ లను ఎస్పీ గారు అభినందించి, త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
5 ఆగస్టు 2025




# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీటైల్స్) ను ప్రారంభించిందని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డీటైల్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తరువాత, రాష్ట్రంలోని ప్రైవేట్ సంస్థలలో నిరుద్యోగ యువతకు నిరంతర ఉపాధి కల్పించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ద్వారా ఆధారితమైన డీటైల్స్ వెబ్‌సైట్‌ను గత సంవత్సరం డిసెంబర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని మరియు డీటైల్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా, విద్యా అర్హతలు, నైపుణ్యాలు వంటి ప్రాథమిక సమాచారంతో వారి ప్రొఫైల్‌లను పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు వారి నైపుణ్యాలు, విద్యా అర్హతలు, నివాస ప్రాంతం మొదలైన వాటి ఆధారంగా ఉద్యోగ సమాచారం. అందించబడుతుందని, తయారీ, ఐటీ, ఫార్మా, వ్యవసాయ యజమానులు (యజమానులు) ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకుని, అవసరమైన నైపుణ్యాలు, అనుభవం మరియు అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగ సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆధారంగా పనిచేసే ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ నిరుద్యోగులకు మరియు ఉద్యోగస్థులకు మధ్య ప్రధాన వారధిగా పనిచేస్తుందని, యువత కోరుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వివిధ నైపుణ్య శిక్షణ సంస్థలు అందించే కోర్సుల సమాచారాన్ని కూడా అందిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఐఐటీలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన శిక్షణ, వాటిని పూర్తి చేసిన వారికి శిక్షణా కోర్సుల గురించి కూడా ఇది సమాచారాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగంలో నిరంతర ఉపాధి లక్ష్యంగా ప్రారంభించిన ఈ డీఈఈటీలో వెంటనే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చారిత్రక కట్టడాలను కాపాడాలి

## ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

- కోట బురుజులు.. వాటి స్థలాలను ప్రభుత్వ అధీనంలోకి తేవాలి
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** చారిత్రాత్మక కట్టడాలైన కోరుట్ల కోట బురుజులను.. కోనేరును కాపాడాలని.. అదే విధంగా మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల స్థలం అన్యాక్రాంతం అవుతోందని తెలంగాణ ప్రజాసంఘాలు ఉద్యమబాట పట్టాయి. చాళుక్య రాజులతో కలిపి వెయ్యి సంవత్సరాల చరిత్రతో విరాజిల్లుతున్న కోట బురుజుల స్థలాలు అన్యాక్రాంతం అవుతూ.. ఆక్రమణ దారుల కబంధహస్తల్లో చిక్కుకున్నాయని.. వాటిని రక్షించి ప్రభుత్వ అధీనంలోకి తేవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకుల తో కలిసి ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో కోరుట్ల కోట బురుజుల కోనేరు వాటి స్థలాల రక్షణ కై 2006 నుండి ఇప్పటి వరకు అఖిలపక్ష, ప్రజాసంఘాల ఉద్యమాల సమాచారాన్ని నాయకులతో కలిసి పేట భాస్కర్ కలెక్టర్ కు వివరించారు. కోట బురుజులకు సంబంధించిన పాత జివోలను రద్దుచేసి ఈమధ్యనే పదిహేను మీటర్ల పరిధికి కుదించడం వల్ల కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని అన్యాయం జరగడమే కాకుండా చారిత్రక కట్టడాలను భూస్థాపితం చేసేలా వుందని ఇకనైనా వాటిని కాపాడే ప్రయత్నం చేయాలని అ స్థలాల్లో కూరగాయల మార్కెట్, అహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు, దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమం లో అఖిలపక్ష, ప్రజాసంఘాల కమిటీ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు చింత భూమేశ్వర్, ఎం డి మౌలానా,భూపెల్లి నాగేష్ , సుతారి రాములు, కుంచెం శంకర్,ఎన్ గంగాధర్, టి రాజగంగారాం తదితరులు పాల్గొన్నారు.



# అవయవదానంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం

- అవయవదానంలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలవడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అభినందనియం
- తెలంగాణ నేత్ర,అవయవ, శరీరదాతల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు.

**నేటి సాక్షి ఆత్మకూర్ :** అవయవదానంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలివడంలో రాష్ట్రంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కృషి అభినందనీయం అన్నారు తెలంగాణ నేత్ర,ఆవయవ, శరీర ధాతల అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు. ప్రతి పదిలక్షల జనాభాకు దేశములో సగటున 0.8 ఆర్గాన్ డొనేషన్స్ జరిగితే తెలంగాణలో ప్రతి పదిలక్షల జనాభా కు 4.8 డొనేషన్స్ తో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలవడంతో కేంద్ర ఆరోగ్య శాఖ "జాతీయ అవయవదాన దినోత్సవం" సందర్భంగా శనివారం నాడు న్యూఢిల్లీలో జరిగిన వేడుకలలో నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ వారు ప్రకటించిన అవార్డును కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీనడ్డా చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర జీవన్ దాన్ ప్రతినిధులు అందుకోవడం మన తెలంగాణకు గర్వకారణం అన్నారు ఆయన. తెలంగాణలో అవయవదానంపై జీవన్ దాన్, తెలంగాణ నేత్ర,అవయవ,శరీరదాతల అసోసియేషన్, అమ్మ ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్, సదాసయ ఫౌండేషన్ మొదలైన స్వచ్ఛంద సంస్థలు నేత్ర శరీర అవయవదానంపై మరియు బ్రెయిన్ డెత్ కేసుల్లో ఆర్గాన్స్ వృధా కాకుండా దానం చేయాలని ప్రజలను చైతన్య పరుస్తూ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాలను ఎప్పటికప్పుడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ప్రజలలోకి తీసుకుపోవడం వల్ల ప్రజలకు అవయవదానంపై అవగాహన పెరగడం వలన దేశంలోనే మన తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు.



# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

- కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు మరియు కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీన పరుచుకొని రూ. 21,500ల జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికారక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూ-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, మున్సిపల్ సిబ్బంది మరియు జవాన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా కార్యాలయంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలో...భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల వాళ్ పోస్టర్లను శంషాబాద్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో విడుదల చేయడం జరిగింది విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి ఓరుగంటి యాదయ్య పై మీద జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం బుద్ధుల జంగయ్య పల్నాటి యాదయ్య ఆర్ యాదగిరి భారతరాజు నరసింహ కన్య నరసింహారెడ్డి వడ్ల సత్యనారాయణ ఎం ఏ రియాజ్ పాల్గొన్నారు

# చైతన్య యూత్ నూతన అధ్యక్షునిగా ఎగ్గిరి బీరప్ప కురుమ

## చైతన్య యువజన సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కందుకూరు గ్రామంలో ని చైతన్య యూవజన సంఘము నూతన కార్యవర్గం ఏర్పాటు. చేయడం జరిగింది. అధ్యక్షులు : ఎగ్గిడి బీరప్ప కురుమ,ఉపాధ్యక్షులు :ఎగ్గిడి పాండు కురుమ,కందడి శ్రీనివాస్ కురుమ,ప్రధాన కార్యదర్శి : పాముల రాజశేఖర్ కురుమ కోశాధికారి : పట్నం వీరేష్ కురుమ,సహాయ కార్యదర్శి : ఎగ్గిడి శ్రీధర్ కురుమ, సంస్కృత & క్రీడా కార్యదర్శి : బండ సుధీర్ కురుమ సలహాదారులు: ఎగ్గిడి పెద్ద గణేష్ కురుమ,మోట్ రమేష్ కురుమ, కందడి రమేష్ కురుమ, ఎగ్గిడి రాజు కురుమ, పాముల శ్రీశైలం కురుమ, పాముల.బుగ్గ రాములు కురుమ, ఎగ్గిడి. నవీన్ కురుమ, కందడి.కుమార్ కురుమ,

# ప్రజావాణిలో ఫిర్యాదు

## నారాయణపేట జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వోలకు ఫిర్యాదు



**నేటిసాక్షి, నారాయణపేట, ఆగస్టు 4 :** నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల పరిధిలోని మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక డాక్టర్ పై నారాయణపేట జిల్లా కలెక్టర్కు, నారాయణపేట జిల్లా డిఎంహెచ్వో లకు సోమవారం నాడు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు గ్రామానికి చెందిన డి.నర్సింలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 30న తన కూతురి ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా కడుపునొస్తుందని డాక్టర్ని వైద్యం చేయాలని అక్కడ పనిచేసే డాక్టర్ పట్టించుకోలేదని. దీంతో తన కూతురును ఆస్పత్రికి తీసుకువెళ్లడం జరిగిందని బాధితులు నర్సింలు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలో 2000 పైగా ఖర్చు అయిందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వ డాక్టర్ పై నారాయణపేట జిల్లా కలెక్టర్, జిల్లా డీఎంహెచ్వో లకు కోరినట్లు ఆయన వివరించారు.

# చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి రిపోర్టర్( సుధాకర్ గౌడ్) శంకర్పల్లి న్యూస్ :** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శ్రావణమాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తెల్లవారు జామున నాలుగు గంటల నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమం జరిగింది. భక్తులకు బద్దం సత్తిరెడ్డి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మడపతి నాగరాజు మాట్లాడుతూ ఆలయంలో ఉన్న స్వామి అమ్మవార్లు మహిమగల వారిని, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అని తెలియజేశారు. అన్నదానం నిర్వహించిన దంపతులకు ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
మంగళవారం
5 ఆగస్టు 2025

# మొదటి తప్పుగా భావించి విధుల్లోకి తీసుకోవాలి



- రెండు గ్రామాల్లో విధులు నిర్వహించడం వల్లే ఈ తప్పిదం.

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో ఫేస్ రికగ్నైజేశన్ యాప్ లో హాజరు వేసుకున్నారనే ఆరోపణతో బుగ్గారం మండలం చందయపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయగా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సస్పెన్షన్ కు గురైన పంచాయతీ కార్యదర్శి రాజన్న కు మరో గ్రామ పంచాయతీ అయిన సిరికొండ కు కూడా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆ సమయంలో చందయ్య పల్లిలో నిర్ణీత సమయం లోగా అటెండెన్స్ వేయాల్సి ఉ ండగా అక్కడి గ్రామ సహాయకునికి అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల ఈ పొరపాటు జరిగిందని, ఇది కావాలని చేసిన పొరపాటు కాదని, మొదటి తప్పుగా భావించి పంచాయతీ కార్యదర్శిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 1, 2 తేదీలలో సిరికొండలో విధుల్లో హాజరైన రాజన్న తన సహాయకుడికి చందయ్యపల్లిలో అటెండెన్స్ వేయమని చెప్పడం వల్ల అతనికి ఫేస్ రికగ్నేషన్ యాప్ పై అవగాహన లేకపోవడంతో పొరపాటున ముఖ్యమంత్రి ఫోటో అప్లోడ్ అయిందని వివరణ ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర నిధులు గాని, రాష్ట్ర నిధులు గాని రాకపోయినప్పటికీ తమ సొంత డబ్బులతో గ్రామ పంచాయతీకి సంబంధించిన అత్యవసర సేవలను అందిస్తున్నామని, గత ఆరు నెలల జీతం కూడా తమకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఖర్చుపెట్టిన బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు, పని భారం, ఒత్తిడితో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కూడా 98 శాతం మంది కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని ఎవరో కొంతమంది చేసిన తప్పిదానికి పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థను తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. గ్రామపంచాయతీ విధులతోపాటు అదనపు పనుల వల్ల కూడా పంచాయతీ కార్యదర్శులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా బాధ్యులు శ్రీకాంత్, సతీష్ కుమార్, రాజు, రవి తోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.


# తల్లిపాల వారోత్సవాలు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నీరుకుళ్ళలో నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సరైన అవగాహన లేకపోవడంతో కుటుంబ పరిస్థితుల కారణంగా తల్లులు తమ పిల్లలకు తల్లిపాలను సక్రమంగా అందించడం లేదు. ఫలితంగా పిల్లలకు సరైన పోషకాలు అందక వ్యాధుల బారిన పడుతున్నారు. గుర్తించిన ప్రభుత్వం తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల సీజ్

## విద్యార్థులను పంపించివేసిన ఎంఈఓ చంద్రకళ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాలలోని నూర్ మజీద్ పక్కన కంటిన్యూషన్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను జగిత్యాల అర్బన్ ఎంఈఓ చంద్రకళ వారి సిబ్బందితో కలిసి వచ్చి సీజ్ చేసి పిల్లలను పంపించడం జరిగింది

# మున్సిపల్ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

## సిఐటియు



**నేటి సాక్షి కొమరం భీమ్ అసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 4 :** కాగజ్నగర్ మున్సిపల్ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఈరోజు జిల్లా కలెక్టర్ .వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికుల గత రెండు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉ ండటం మూలంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు కార్మికులు అనారోగ్యాన్ని పడితే ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్తే కనీసం వైద్యం అందించలేని పరిస్థితిలో ఉంది దాదాపు పీఎఫ్ కోటి 50 లక్షలు బకాయిలో ఉన్నాయి దీని మూలంగా కార్మికులు చాలా నష్టపోతున్నారు కావున తక్షణమే మీరు జోక్యం చేసుకోనీ కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్లో వేతనాలు మరియు పెండింగ్లో ఉన్న పిఎఫ్. ఈఎస్ఐ. తక్షణమే చెల్లించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సంజీవ్ శంకర్ రమేష్ రాకేష్ సాగర్ నివాస్ నారాయణ లక్ష్మణ్ శంకర్ అక్క తదితరులు పాల్గొన్నారు

# డాక్యుమెంట్లు పడిపోయాయి

## బాధితుడు కె. చంద్రయ్య

**నేటిసాక్షి, నారాయణపేట, ఆగస్టు 4 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో నా సొంత ఫ్లాట్ కు సంబంధించిన వర్జినల్ డాక్యుమెంట్లు కవర్ పడిపోయాయని బాధితుడు కే. చంద్రయ్య తెలిపారు. 2/8/2025 రోజు మరికల్ లో జిరాక్స్ కోసం డాక్యుమెంట్లను తీసుకొని రాగా జిరాక్స్ చేసుకొని మోటర్ వాహనంపై వెళ్తుండగా డాక్యుమెంట్ల కవర్ పడిపోయినట్లు బాధితుడు వివరించారు. ఎవరికన్నా ఒరిజినల్ డాక్యుమెంట్లు కవర్ దొరికిన ఇంటి ఫోన్ నెంబర్కు9440203792 సమాచారం ఇవ్వగలరని ఆయన కోరారు.

# ఇంకెంత కాలం... ఈ నరకయాతన.?

- 2008వ సంవత్సరంలో.. వేసిన రోడ్డు ఇప్పటికీ పట్టించుకోని అధికారులు
- మూలమలుపుల దగ్గర పొంచి ఉన్న ప్రమాదం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలాన్ గూడా గేటు నుండి ఎలిమినేడు వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డు 2008వ సంవత్సరంలో వేసిన రోడ్డు ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి వచ్చి చూసిన పాపన పోలేదు ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలతో వర్షం పడితే నిండిపోయి ప్రజలు నరకయాతనను మిగిలిస్తుంది నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతున్న ఈ మార్గం ఇప్పటికీ తీవ్ర ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి చేరుకుంది ఈ రోడ్డులో చోటు చేసుకున్న ప్రతి గుంత ప్రయాణికులకు నష్టం కలిగించేలా మారుతున్నాయి. వర్షాలు పడితే ప్రతిసారి ఈ దారి మరింత ప్రమాదకరంగా మారడంతో ప్రజలు నీటి లోనే వాహనాలు మూలమలుపుల పైన గుంతలు కనిపించక కింద పడిపోతూ గాయాల పాలవుతున్న ఘటనలు నిత్యం చేసుకుంటున్నాయి ఈ పరిస్థితిపై ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టాలి ఇది సాధారణ అభివృద్ధి కాదు ప్రజల ప్రాణాలతో కూడిన బాధ్యతగా గుర్తించి ప్రజల ఇబ్బందులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి తాత్కాలికంగా అయినా మరమ్మత్తులు చేపట్టి వాహనదారులకు ఉపశమనం కల్పించాలని స్థానికులు వేడుకుంటున్నారు అధికారులు వెంటనే స్పందించి సమస్య ప్రత్యేక మే మరమ్మతులు చేపట్టాలని ఇది ప్రజల ప్రాణాలతో కూడిన బాధ్యత గుర్తించి ప్రజల సమస్యల పట్ల చలనం కలపరచాలని ప్రజలు వేడుకుంటున్నారు

# అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు పరిష్కరించాలి



- అర్జీదారుల సమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోము
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**నేటి సాక్షి,(బాపట్ల జిల్లా) ఆగష్టు 04 :** అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిదిలో విచారణ జరిపించి, బాదితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అదికారులను హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం లో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పాటు పడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- నిరాహార దీక్ష చేస్తున్న వరికూటి అశోక్ బాబు ని గాదె మధుసూదన రెడ్డి పరామర్శ



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల జిల్లా) ఆగష్టు 04 :** రైతుల కోసం ప్రాణానికి తెగించి రేపల్లె గవర్నమెంట్ హాస్పటల్లో నిరాహార దీక్షని కొనసాగిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూట అశోక్ బాబు ని పర్చూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి సోమవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసు కున్నారు. తదుపరి మాట్లాడుతూ వేమూరు మరియు రేపల్లె నియోజకవర్గం వర్గాల రైతుల సాగునీటి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా షుగర్ మరియు బిపి లెవెల్స్ డౌన్ అవుతున్న నాలుగు రోజుల నుండి దీక్ష చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడం బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి ధ్వజమెత్తారు. అదేవిధంగా రైతుల కోసం ఎప్పుడు పాటు పడే ప్రభుత్వం రైతు ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని రైతుల కోసం ఎప్పుడు ముందుంటుందని , రైతుల కోసం ఎక్కడికైనా సిద్ధమేనని ఆయన అన్నారు. ఆయన వెంట రాష్ట్ర స్పోక్స్ పర్సన్ కారుమూరి వెంకట్ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అనిల్ చౌదరి,బాపట్ల మండల మాజీ ఉ పాధ్యక్షులు బొడ్డు సుబ్బారెడ్డి,గోవతోటి విజయ్ మరియు పార్టీ వివిధ విభాగాల నాయకులు మరియు అభిమానులు వెంట ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
5 ఆగస్టు 2025


# గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, అభివృద్ధి పనులు ప్రారంభం



- నేడు కూటమి ప్రభుత్వం వేల కోట్లతో పేదలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నేటి సాక్షి,(గిద్దలూరు) ఆగష్టు 04 :** జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు పెట్టారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మద్యం విషయంలో జగన్ ప్రభుత్వం భారీ స్కామ్‌కు పాల్పడిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టి స్వార్థపూరిత రాజకీయాలు చేశారని ఆక్షేపించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాలవీరాంజనేయస్వామిలు పర్యటించారు. ముందుగా రూ. 1.33 కోట్లతో కంబంలో, రూ. 70 లక్షలతో కందులాపురంలో, రూ. 40 లక్షలతో హజరత్ గూడెంలో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం బెస్తవారిపేటలో రూ. 1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొమరోలు కసినపల్లిలో రూ. 3.60 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్ కు సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ. 3.90 కోట్లతో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రులిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమత్తులతో పాటు నూతన రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని వెల్లడించారు. రూ. 33 వేల కోట్లను పింఛన్ల పంపిణీ కోసమే వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా రూ. 10వేల కోట్లను తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరే ఆగస్టు 1 నాడు లక్షకు పైగా స్పౌజ్ పెన్షన్లను అందించామని తెలిపారు. అదే విధంగా యర్రగొండపాలెంలో రూ. 66 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ ను నిర్మిస్తున్నామని చెప్పారు.

**వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులు.**

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టి ఇసుక అక్రమ రవాణా చేశారని, కూటమి ఏర్పడిన తరువాత గుండ్లకమ్మకు గేట్లు బిగించి రైతులకు నీటిని ఇవ్వడమే కాకుండా చేప పిల్లలను వదలడం ద్వారా చేపలు పట్టే వారికి జీవనోపాధి కల్పించామని వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. చెప్పిన విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ పథకాన్నీ అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నేతన్నల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. నేతన్నల ఉచిత విద్యుత్ పథకం కోసం కూటమి ప్రభుత్వం రూ. 125 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్న వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహా రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ ఎరిక్షన్ బాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# జోరుగా కొమ్మమూరు ఆధునీకరణ పనులు

- ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితం
- రూ.21.98 లక్షలతో యుద్ధప్రాతిపదికన పనులు

**నేటి సాక్షి,బాపట్లజిల్లా - పర్చూరు (షేక్ నయీముల్లా) :** కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని కొమ్మమూరు కాలువ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో దశాబ్దాలుగా మరమ్మత్తులకు నోచుకోని కొమ్మమూరు కాలువ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కారంచెడు కుంకలమర్రు గ్రామాల మధ్య, కొమ్మమూరు కాలువ 78.685 కిలోమీటర్ వద్ద సర్‌ప్లస్ ఎస్కేప్ షట్టర్లు, ఐరన్ ఛానెళ్ల పునరుద్ధరణ కోసం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం రూ. 21.98 లక్షల నిధులను మంజూరు చేసింది. వెంటనే ఈ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేశారు. కాలువ కట్టలు బలోపేతం, గుర్రపు డెక్క తొలగించారు. ఈ ఆధునీకరణ వల్ల భారీ వర్షాలు, వరదలు లేదా ఇతర విపత్తుల సమయంలో కాలువ లో అధిక నీటి ప్రవాహాన్ని సులభంగా నియంత్రించవచ్చు. అలాగే ఈ పనుల ద్వారా స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా రైతులకు మేలు జరుగుతుందని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# కడు రమణీయంగా ద్రౌపది మాత కళ్యాణం



- పెద్ద సంఖ్యలో పాల్గొన్న దంపతులు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం, ఆగష్టు 4: మండలంలోని యన్ ఆర్ కమ్మపల్లిలో నిర్వహిస్తరీవున్న 59 వ మహాభారత ఉత్సవాలలో సోమవారం రాత్రి ద్రౌపథి మాత కళ్యాణంను కడు రమణీయంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు హరి ఆచారులు, అర్చకులు రామ్మూర్తి ఆచారి, అరవింద ఆచారి బృందం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. కర్నాల బావి నుంచి అంబల మేళాలతో పోతురాజుల సాక్షిగా పవిత్ర జలాన్ని సేకరించి అభిషేకం నిర్వహించారు. పట్టు పీతాంబరాలను ధరింపజేసి నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యహ్నం కళ్యాణంకు ఉభయదారులైన యన్ ఆర్ కమ్మపల్లి వాసులైన ఒట్టికుండ శ్యామల చంద్రశేఖర్ నాయుడు కుమారులు సోమశేఖర్ ,వెంకటేష్ కుటుంబ సభ్యులు ద్రౌపతి మాత శ్రీకృష్ణ భగవానుడుతో పాటుగా పంచ పాండవుల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో డప్పుల మోతలతో వారి గృహానికి తీసుకుని వెళ్లారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి వడిబాల కట్టి కళ్యాణానికి అవసరమయ్యే పూజా సామాగ్రితో ఆలయానికి వేంచేపుగా తీసుకుని వచ్చారు. పౌరోహితులు మాడభూషిత రాజగోపాల్ అయ్యంగార్, ,ప్రదీప్ అయ్యంగార్ల బృందం వేద మంత్రాలతో సాంప్రదాయ బద్ధంగా, పంచభూతాల సాక్షిగా ద్రౌపథి మాత కళ్యాణంను ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అగ్ని హోత్రం జరిపి, పూర్ణహుతి సమర్పించారు. అప్పగింతల కార్యక్రమాన్ని ఔరా అన్నట్లుగాచేపట్టరు. ఈ సందర్భంగా ప్రదీప్ అయ్యంగార్ మాట్లాడుతూ లోక కల్యాణం కోసమే ఆది గర్భశ్వరి అయిన ద్రౌపతి మాత కళ్యాణంను జరుపుకుంటున్నమన్నరు. అమ్మ వారి చల్లని చూపు,కరుణ మనందరిపైన ప్రసరింప చేయాలని ప్రార్థిస్తున్నమని చెప్పారు. ఈ కళ్యణంలో పాల్గన్న వారికి సర్వ శుభం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంను, పరిసర ప్రాంతాలను,వివిధ రంగుల విద్యుత్ దీపాలతో, దేవతా మూర్తుల కటౌట్లతో అందంగా ముస్తాబు చేశారు. నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరణ చేశారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి రవిక గుడ్డ ,పసుపు దారం, పసుపు, కుంకుమ, తదితరాలతో ఆడబిడ్డ లాంఛనాలు ఇచ్చి, ఆశీస్సులు అందించారు. ఆలయ ధర్మకర్త రమేష్, గ్రామ పెద్దలు, కార్యనిర్వహక గ్రామాల పెద్దలు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి వారు ద్రౌపథి స్వయంవరం పౌరాణిక నాటకంను రాగాలాపనగా ప్రదర్శించారు. కళ్యణంకు ఉభయదారులైన ఒట్టికుండ శ్యామలా చంద్రశేఖర్ నాయుడు కుటుంబం సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మకపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 6 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 17350లు..7 మొబైల్ ఫోన్స్,5 బైక్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ దాడిలో సీసీఎస్ ఎస్.ఐ రాజు,కానిస్టేబుల్స్ రమేశ్, ఖాసీం, ఆకాష్,సాజిద్ పాల్గొన్నారు

# కొండగట్టులో భారీ నాగుపాము కలకలం



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని కళ్యాణకట్ట ముందు భక్తుల కోసం నూతనంగా నిర్మిస్తున్న షెడ్డు పిల్లర్ కోసం తవ్విన గుంతలో నాగుపాము కలకలం రేపింది. సోమవారం షెడ్డు నిర్మాణంలో భాగంగా పనులు చేపట్టేందుకు వెళ్లగా, పిల్లర్ గుంతలో సుమారు 8 అడుగుల నాగుపాము కన్పించింది. కాగా, నిచ్చెన సహాయంతో పాము పైకి వచ్చేలా చేశారు. కాసేపటికి పాము సమీపంలోని అడవిలోకి వెళ్లిపోయింది. అని స్థానికులు తెలిపారు

# ఘనంగా మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు**



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 4 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు (హైకోర్టు అడ్వకేట్) మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ మండలంలోని ఆయన ఫామ్ హౌస్ వద్ద ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, సరోజ్ రెడ్డి యువసేన నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సరోజ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి శాలువాలతో కప్పి ఆయనకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మందడి సరోజ్ రెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ మైనార్టీ యువసేన నాయకులు కూడా తరలివెళ్లి బీఆర్ఎస్ యువనేత మందడి సరోజ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సరోజ్ రెడ్డి యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల ఎమ్మెల్యే



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల జిల్లా) ఆగష్టు 04 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని ఆర్ & బీ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ మర్యాదపూర్వకంగా కలిసి బాపట్ల నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధి, మరమ్మతులు చేసి బాపట్ల ను అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేయాలని మంత్రికి ఎమ్మెల్యే నరేంద్రవర్మ వినతి పత్రం అందజేశారు. తదుపరి సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పలు రహదారులు మరమ్మత్తులు నిర్వహించి, ప్రయాణికులకు , ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసే విధంగా చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
18
మంగళవారం
5 ఆగస్టు 2025

## ప్రజా దర్బార్ లో..కార్తీక్ రెడ్డి పిర్యాదు



**(నేటి సాక్షి ప్రతినిది శంషాబాద్) (చిక్కిరి. శ్రీకాంత్) :** రాజేంద్ర నగర్ నియోజకవర్గం, బడ్లగూడ మున్సిపల్ లో కాలనీ లలో,జనవాసల మధ్యలో ఎస్టీపీ ప్లాంట్ పెట్టకూడదని సోమవారం నాడు ఆ ప్రాంత వాసులతో కలిసి కొంగరా కలాన్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్భార్ లో పిర్యాదు చేసిన రాజేంద్ర నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి గారు.మైలార్ దేవుల పల్లి లోని ఎస్టీల ఇళ్ల పట్టాలకు సంభందించిన అంశంలో కూడా పిర్యాదు చేసి,వారికి భరోసా ఇచ్చిన కార్తీక్ రెడ్డి రాజేంద్ర నగర్ నియోజకవర్గం, బడ్లగూడ మున్సిపల్ లో కాలనీ ల మధ్యలో ఎస్ టీ పి ప్లాంట్ పెట్టకూడదని కాలనీ వాసులు అనేక రోజులుగా ధర్నా చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణంగా ఉందన్నారు..

## శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి 'శ్రావణ'శోభ



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** శ్రావణ మాసం సందర్భంగా రుద్రంగి మండలకేంద్రలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం భక్తులతో సోమవారం కిటకిటలాడింది.శ్రావణ మాసం రెండవ సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ సోమవారం సందర్భంగా తెల్లవారుజామునే స్వామి వారికి రుద్రాభిషేకాలు, బిల్వార్చన, పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రత్యేకమైన పూజలను నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం మార్మోగింది.


## ఉచిత వైద్య శిబిరం విజయవంతం




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం మండల కేంద్రంలో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ వారు మరియు బుగ్గారం గౌడ కుల కమ్యూనిటీ వాళ్ళ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓసిపి 5 ఉద్యోగులు ఏఐటియుసి లో చేరిక

**యూనియన్ లోకి ఆహ్వానించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి**




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో పని చేస్తున్న ఉద్యోగులు జే.రవిందర్, ఎస్ తిరుపతి లు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి లో కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న చరిత్ర ఏఐటియుసి కి ఉందని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి లో వారు చేరడం హర్షణీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, ఎడవెల్లి రాజిరెడ్డి, సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, కారంపూరి వెంకన్న, రెడ్డి వెంకట స్వామి, సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి హామీలు అన్నీ అమలవుతున్నాయా?

- చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** "అమ్మా.. ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అన్నీ అమలవుతున్నాయా..? ఆయన చెప్పిన సూపర్ సిక్స్‌లో ఒక్కటైన అమ్మకువందనం అందరికీ అందిందా...? ప్రతినెలా ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 లు ప్రతి నెలా ఇస్తున్నారా..? 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా..? నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా రూ.8 వేలు నిరుద్యోగ బృతి కింద ఇస్తామని చెప్పారు.. ఎవ్వరికైనా ఇచ్చారా..? ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు ? అందరికీ వచ్చాయా ? ఉచితంగా బస్సుల్లో ఎక్కడికైనా వెళ్లొచ్చన్నారు.. ? ఆ అవకాశం కల్పించారా ?" అంటూ గత ఎన్నికల్లో చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలపై చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రశ్నించారు. చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో సోమవారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని చెప్పడంతో అక్కడి వాసులు అందుకు అంగీకరించారు. చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ తయారు చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పాకాల మండల పార్టీ అధ్యక్షుడు నంగా నరేష్ రెడ్డి, చంద్రగిరి, పాకాల ఎంపిపి లు హేమేంద్రికుమార్ రెడ్డి,పూతలపట్టు లోక,చంద్రగిరి పార్టీ నేతలు బుల్లెట్ చంద్రమోళిరెడ్డి, శివశంకర్ రెడ్డి, దెయ్యాల మాధవరెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డి,రాజయ్య, మస్తాన్, సిద్ధిక్ భాషా, నిరంజన్ రెడ్డి, చిన్ని యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అండగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- రైతులకు ఎరువుల కోతపై కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి.



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్తలు , వైస్సార్సీపీ నాయకులు జిల్లాలో రైతులకు జరుగుతున్న ఎరువుల కోతలపై డిఆర్ఓ నరసింహులుకి వినతపత్రం అందజేశారు ఇందులో మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, శ్రీకాళహస్తి ఇంఛార్జ్ బియ్యపు మధు-సూదన్ రెడ్డి , సత్యవేడు ఇంఛార్జ్ రాజేష్, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం , మేయర్ డాక్టర్ శిరీష, నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి , జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశి , వైస్సార్సీపీ నాయకులు వున్నారు..

# 1564 రోజులుగా అన్నదాన కార్యక్రమం

- అన్నదానం పుణ్యకార్యం..!
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1564 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న మరియు భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా ఇమ్మడోజి మహేందర్ కవిత దంపతులు, కుమారుని పుట్టినరోజు సందర్భంగా తోట దేవరాజు బాలప్రభ దంపతులు శ్రావణ సోమవారం సందర్భంగా పెదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క సంతోష శ్రీకాంత్ దంపతులు, ఎర్రం రాజేంద్రప్రసాద్ కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళు ..: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, ఇమ్మడోజి మహేందర్, సంతోష్ చెక్కరి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- "శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని .




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పాకాల మండల పరిధిలోని ఊట్లవారిపల్లిలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహించే ఆడి కృత్తిక సందర్భంగా ఆలయ అధికారులు, సంబంధిత అధికారులు, దాతలు, ముఖ్య నాయకులతో దేవాలయ మండపంలో సమీక్ష సమావేశం నిర్వహించారు బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి మీ అందరి సహకారం అందించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు ఉత్సవాలకు వచ్చే భక్తులకు త్రాగునీరు, అన్నదాన కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లను లోటు లేకుండా చేయాలని అధికారులకు ఆదేశించారు ఉత్సవాల్లో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేసారు ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తనసొంత మండలంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించినున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా అత్యంత ఘనంగా నిర్వహిం చాలని. అంతేకాకుండా ఇది దైవకార్యం కావడంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు స్వీకరించిన ఎమ్మెల్యే వచ్చే భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం సౌకర్యం కల్పించాలి....ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలి, ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి , పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకు పోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆడుకృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే గారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.